
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 93 విశాఖపట్నం శనివారం 23 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

# స్పీడ్ పెంచిన ప్రభుత్వం..
## వచ్చే నెలలో విశాఖలో పలు కార్యాలయాలు

విశాఖపట్నం: రాష్ట్రంలో మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం, ఆ దిశగా వడివడిగా అడుగులు ముందుకువేస్తోంది. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా జిల్లాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో పాటు మంత్రులు,అధికారులు, ఇతర సిబ్బంది విశాఖపట్నం నుంచి సమీక్షలు చేయాలని నిర్ణయించింది. సమీక్షల్లో భాగంగా విశాఖపట్నంలో ఉండాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దీనికోసం విశాఖలో మంత్రులు, అధికారులు క్యాంపు కార్యాలయాల ఏర్పాటు కోసం ముగ్గురు అధికారుల కమిటీని నియమించింది. కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఎక్కడెక్కడ ఏయే శాఖకు సంబంధించిన క్యాంప్ ఆఫీస్ ఏర్పాటుచేయాలి, అధికారులు బస చేసేందుకు కావాల్సిన భవనాల విషయంలో జీవో జారీ చేసింది. విశాఖపట్నంలో ఇప్పటికే చాలా ప్రభుత్వ శాఖలకు సొంత భవనాలున్నాయి. ఆయా కార్యాలయాల్లోనే మంత్రులకు క్యాంప్ ఆఫీసులు ఏర్పాటు చేసుకోవాలని కమిటీ నివేదిక ఇచ్చింది. మంత్రులతో పాటు అధికారులు కూడా ఆయా భవనాల్లోనే క్యాంప్ ఆఫీసులు ఏర్పాటు చేసుకోవాలని.. దీనికోసం మొత్తం 2 లక్షల 27 వేల 287 చ.అడుగుల విస్తీర్ణం అందుబాటులో ఉన్నట్లు కమిటీ స్పష్టం చేసింది. ఇక సొంత కార్యాలయాలు లేని శాఖలకు రిషికొండ లోని మిలినియం టవర్స్ ఎ,బి లో లక్షా 75 వేల 516 చ.అడుగుల స్థలాన్ని ఎంపిక చేసింది ప్రభుత్వం. ఇక ఆయా శాఖల మంత్రులు, అధికారులు, సిబ్బంది నివాసం ఉండేందుకు కూడా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లను కమిటీ ఎంపిక చేయగా, ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజా ఉత్తర్వులతో త్వరలోనే విశాఖలో క్యాంప్ కార్యాలయాలు ఏర్పాటు చేసేలా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోనున్నారు. (మిగతా 2లో..)

## జర్నలిస్టులకు అండగా..
# ఆల్ తెలుగు ప్రజాపార్టీ
### డాక్టర్ కటికల శివభాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం మే లక్ష్యంగా ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ, ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియాను బలోపేతం చేయటానికి పలు సంస్కరణలు తీసుకుని వస్తుంది. మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు . శుక్రవారం ప్రజాపాలన తో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాల కు ప్రభుత్వ ప్రకటనలను జారీ చేసే విషయంలో ఎటువంటి పక్షపాత ధోరణి అవలంబించమని తెలిపారు. పాత్రికేయులకు అక్రిడిటేషన్ విషయంలో ప్రస్తుత ప్రభుత్వాలు అవలంబిస్తున్న పద్ధతికి స్వస్తి పలికి అర్హులైన ప్రతి పాత్రికేయునికి న్యాయం చేస్తామన్నారు . సోషల్ మీడియాలో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డ్స్ ఇస్తామన్నారు. అక్రిడేషన్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి జర్నలిస్టు కు ఇండ్ల స్థలాలు ఇస్తామని, హెల్త్ కార్డ్స్ ఇచ్చి , యాక్సిడెంట్ బీమా కల్పిస్తామన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ , మైనారిటీ , అభ్యుదయ వాదులు ఏర్పాటు చేసే సోషల్ మీడియా కు కూడా ప్రభుత్వ ప్రకటనలు ఇస్తామన్నారు. పెన్నుకి స్వేచ్ఛ కల్పిస్తామని, మీడియాకు పూర్వ వైభవం తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిది గా ఉన్న ఈ మేధావి వర్గం అల్ తెలుగు ప్రజా పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, పార్టీ లక్షణాలను వివరించాలని కోరారు.

# 'విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర'ను ప్రారంభించిన గవర్నర్



గుంటూరు : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ పథకాలు సంతృప్తిని సాధించడానికి ఉద్దేశించిన అందరికీ చేరువయ్యే విధంగా రూపొందించిన కార్యకలాపాల ద్వారా అవగాహన పెంచడానికి చేపట్టే దేశవ్యాప్త ప్రచారమే – 'విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర'. గిరిజన, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలను కవర్ చేస్తూ పాన్ ఇండియా స్థాయిలో జరిగే ఈ ప్రచారం వివిధ పథకాల కింద అర్హులైన సమాజంలోని బలహీన వర్గాలను చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందని, అయితే ఇప్పటివరకు ఈ ప్రయోజనాలు కొందరు ఇంకా పొందలేదని ఆయన అన్నారు.గుంటూరు జిల్లా లాల్‌పురంలో శుక్రవారం నిర్వహించిన 'విక్షిత్ భారత్ సంకల్పం' కార్యక్రమంలో గవర్నర్ ప్రసంగిస్తూ.. సమాచారాన్ని ప్రచారం చేయడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులతో సంభాషించడం ద్వారా పంచుకున్న అనుభవాల నుంచి ప్రజల నుంచి నేర్చుకోవడమే 'విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర' లక్ష్యమని పేర్కొన్నారు.. (మిగతా 2లో..)

## నేటి నుండి అమల్లోకి రానున్న ఇజ్రాయిల్ -హమాస్ ఒప్పందం



గాజా స్ట్రిప్ : ఇజ్రాయిల్ – హమాస్ మధ్య యుద్ధంలో నాలుగు రోజుల ఒప్పదం శుక్రవారం ఉదయం నుండి అమల్లోకి రానున్నట్లు ఖతార్ తెలిపింది. బందీల మార్పిడి ఈ రోజు తర్వాత జరగవచ్చని పేర్కొంది. సుమారు ఏడు వారాల తీవ్రమైన దాడి తర్వాత నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయిల్– హమాస్ మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కాల్పుల విరమణ అమల్లోకి రానుందని, సాయంత్రం 7.30 గంటల సమయానికి హమాస్ బందీలను విడుదల చేయవచ్చని ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.మొదటి బ్యాచ్‌లో బందీల నుండి ఒకే కుటుంబానికి చెందిన 13 మంది మహిళలు, చిన్నారుల ఉండవచ్చని, నాలుగు రోజుల తర్వాత ఈ సంఖ్య 50కి చేరవచ్చని ఖతార్, అమెరికా పేర్కొన్నాయి. విడుదల చేయనున్న బందీల మొదటి జాబితా వచ్చిన తర్వాత బందీల కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతామని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనియన్లను కూడా విడుదల కానున్నట్లు ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మజేద్ అల్ అన్సారీ పేర్కొన్నారు.

## మధురవాడలో గ్యాస్ లీక్..
### నలుగురికి తీవ్రగాయాలు



విశాఖపట్నం: మధురవాడ వాంబే కాలనీలో గ్యాస్ లీక్ అవ్వడంతో నలుగురికి తీవ్రగాయాలైన ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇవాళ తెల్లవారుజామున ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయ్యింది. గ్యాస్ లీక్ అవుతుందని రెగ్యులేటర్ ఆఫ్ చేసినా అదుపులోకి రాలేదు. గ్యాస్ లీకేజీని అదుపులోకి తేవడానికి ప్రయత్నించగా.. ఒక్కసారిగా మంటలు రావడంతో ఇంట్లో ఉన్న నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో యామల బాలరాజు, యామల చిన్ని, యామల గిరి, యామల కార్తీక్ అనే నలుగురు గాయపడ్డారు. గాయాలపాలైన వారిని 108 లో కేజీహెచ్ కు తరలించారు.

## ఆస్ట్రేలియా ఆటగాడు మిచెల్ మార్ష్ పై భారత్‌లో ఎఫ్ఐఆర్



అమరావతి : వన్డే ప్రపంచకప్ పై కాళ్లు పెట్టిన ఆస్ట్రేలియా ఆటగాడు మిచెల్ మార్ష్ పై భారత్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. భారత్‌పై విజయం సాధించి వరల్డ్ కప్‌ను ఆస్ట్రేలియా సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే సాధించిన వరల్డ్ కప్ పై మార్ష్ తన కాళ్ళను పెట్టి ఫొటో దిగారు. ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరలయ్యింది. కీలక పోరులో ఆసీస్ ప్రదర్శించిన పోరాటపటిమను అంతా కొనియాడారు. కానీ మిచెల్ మార్ష్ చేసిన పనితో ఆసీస్ తన పరువును తీసుకుందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

(మిగతా 2లో..)

## గంజాయి తోటలపై మెరుపు దాడులు..
### 64ఎకరాల పంట ధ్వంసం..!



అల్లూరి జిల్లా :ఏజెన్సీలో గంజాయి నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అల్లూరి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాలతో.. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా అల్లూరు ఏజెన్సీలో గంజాయి తోటలపైనే ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని విస్తృతం చేశారు. గిరిజనుల్లో గంజాయి అనర్థాలపై అవగాహన కల్పిస్తూనే.. ఇంకా మారుమూల ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి తోటలు ఉంటే స్థానికుల సహకారంతో వాటిని ధ్వంసం చేస్తున్నారు. రెండు రోజుల్లో పాడేరు ఏజెన్సీలో 64 ఎకరాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేశారు.ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు, అల్లూరి జిలా పాడేరు ఏజెన్సీలో ఇంకా మారుమూల ప్రాంతంలో గంజాయి సాగు అవుతున్నట్టు పోలీసులకు సమాచారం అందుతుంది. ఇప్పటికే ఏజెన్సీలో చాలావరకు సాగును కంట్రోల్ చేసిన పోలీసులు.. పూర్తిగా నియంత్రణలోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా.. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకుని గంజాయి తోటలపై ఆరా తీస్తున్నారు. తాజాగా రెండు రోజుల్లో 64 ఎకరాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేశారు పోలీసులు. జీ. మాడుగుల మండలంలో 9 ఎకరాలు, పెదబయలులో 22 ఎకరాలు, ముంచింగిపుట్టులో 33 ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్టు గుర్తించారు. గిరిజనుల్లో ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని అవగాహన కల్పిస్తున్నారు. గంజాయి తోటలో ధ్వంసం చేసిన పోలీసులు కొంతమంది పై కేసులు పెట్టారు. అలాగే ఏవోబిలో గంజాయి సాగుపై స్పెషల్ ఆపరేషన్ చేస్తున్నారు పోలీసులు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా 25సెంట్లలో గంజాయి తోటల ధ్వంసం చేశారు.

స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
SNEHA CLUB
డిసెంబర్ 6న
బాబా సాహెబ్ అంబేడ్కర్
వర్ధంతి జ్ఞాపకార్థం
మీ డిపాజిట్ పై 13% వడ్డీ ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశం
డిసెంబర్ 31 వరకు
డిపాజిట్ చేసిన వారికి మాత్రమే
ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604
ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్ , విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డీకపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

# నటించే నాయకుడు కాదు.. నమ్మకంతో నడిపించే నాయకుడు నరేంద్ర వర్మ

- టిడిపి అధినేతే స్వయంగా ప్రకటించిన అభ్యర్థి నరేంద్ర వర్మ
- మీ మాట - నా బాట కార్యక్రమానికి విశేష స్పందన
- ఉలిక్కి పడుతున్న అధికార పార్టీ నేతలు
- రాజకీయాలకతీతంగా సామాజిక సేవలు
- వేగేశన ఫౌండేషన్ ద్వారా లెక్క లేనన్ని సామాజిక సేవలు
- వేలాది మందికి ఉపాధి ఇస్తున్న ఆపద్బంధు
- అన్నా క్యాంటీన్ ద్వారా అన్నార్తుల కు అండ
- ఎంతో ఎత్తుకు ఎదిగినా ఒదిగే ఉంటారు
- అధికారంలోకొస్తే అభివృద్ధి మెరుగుపడటం ఖాయం
- కరోనా కష్ట కాలంలో అందించిన చేయూత భేష్..
- నిరాడంబర జీవితానికి నిదర్శనం
- పనివారిని సైతం కుటుంబ సభ్యులుగా భావించే గొప్ప మనస్తత్వం





బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 24: బాపట్ల, నవంబర్ 24, ప్రజా పాలన : రాజకీయాల కోసం.., పదవుల కోసం.., పాకులాడే మనస్తత్వం కాదు. పార్టీ టికెట్ ఇచ్చినా,ఇవ్వకపోయినా, అదే పార్టీకి సుమారు దశాబ్ద కాలం గా, అంకితభావంతో నిజాయి తీ గా సేవలందిస్తున్న నాయకు డు. ఓట్ల కోసం నటించే వ్యక్తి త్వం కాదు అతనిది, నమ్మకం తో నడిపించే నాయకుడు... అతనే తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ. బాపట్ల నియోజకవర్గ పరిధిలో తెలుగు దేశం పార్టీ జెండాను రెపరెప లాడించేందుకు,అత్యధిక మెజా ర్టీతో చంద్రబాబుకు బహుమతి గా ఇచ్చేందుకు, ప్రజల సంపూ ర్ణ మద్దతు ఉన్న ఏకైక నాయకు నిగా, వేగేశన నరేంద్రవర్మ పేరు తెచ్చుకున్నారనటంలో, ఏమా త్రం అతిశయోక్తి లేదు.

**టిడిపి అధినేతే స్వయంగా ప్రకటించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ**

నరేంద్ర వర్మ సామాజిక సేవా దృక్పథం, విజయవంతంగా నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమా లు, సేవా భావంతో పాటు, తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలపై, తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎంతో సంతృప్తిగా ఉ ంది. దీనికి నిదర్శనమే,గత ఏడాది బాపట్ల విచ్చేసిన టిడిపి అధినేత చంద్రబాబు ప్రచార సభలో, ప్రజా సమక్షంలో రాబోయే ఎన్నికలలో టిడిపి అభ్యర్థి నరేంద్ర వర్మ యే అని స్పష్టం చేశారు.

**మీ మాట – నా మాట కార్యక్ర మానికి విశేష స్పందన**

తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ల అధిష్టానం ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో, నిర్వ హిస్తున్న భవిష్యత్తుకు గ్యారెం టీ, ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట – నా మాట కార్యక్ర మానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. బాపట్ల నియోజకవర్గ



వ్యాప్తంగా, ప్రజాస్పందన బ్రహ్మాండంగా ఉండటంతో అధికార పార్టీ నేతలు ఉలిక్కిపడుతున్నారు. పట్టణ పరిధిలోని రైలు పేటలో జరిగిన మీ మాట– నా బాట కార్యక్రమంలో, ప్రజలు పూల వర్షం కురిపిస్తూ,ఘన స్వాగతం పలికి, తెలుగుదేశం పార్టీ పట్ల నరేంద్ర వర్మ పట్ల తమకున్న అభిమానాన్ని చాటారు.

**మాటకఠినం.., కానీ మనసు వెన్న**

ఏమాత్రం దాపరికం లేకుండా, ముక్కు సూటిగా, నిక్కచ్చిగా మాట్లాడే మనస్తత్వం నరేంద్ర వర్మ సొంతం. కఠినంగా మాట్లాడారని కొందరు అపోహ పడతారే తప్ప, వాస్తవానికి ఆయన మనసు వెన్న. వేలాది మందికి ఉపాధి కల్పించిన దైవ సమానులు. అహంకారానికి ఆమడ దూరంలో ఉండటం ఆయన నైజం. అనునిత్యం బిజీ బిజీగా, క్షణం తీరిక లేకుండా కష్టపడి పనిచేసే తత్వం ఉండటం ప్రజలకు ఎంతో చేరువయ్యారు.

**నిరాడంబర జీవితం ఆయన సొంతం**

వేలాది మందికి ఉపాధి కల్పించే హోదాలో ఉన్నా, అత్యంత సామాన్యునిలా కారులోనే కాకుండా, ద్విచక్ర వాహనంలోనూ, అవసరమైతే సైకిల్ పైన ప్రయాణించటమే కాకుండా, నేటి యువతకు స్ఫూర్తినిచ్చేలా నడిచి వెళ్లే,నవతరం నాయకుడు నరేంద్ర వర్మ.

**ప్రజల కష్టాలను పరిష్కరించటమే ధ్యేయంగా..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు, తన వంతు ప్రజల సమస్యలను పరిష్కరించేం దుకు, నరేంద్ర వర్మ చేస్తున్న కృషి నిజంగా ప్రశంసనీయం. పొలాల్లోకి వెళ్లి పంట నష్టపోయిన రైతులను పరామర్శించటమే కాకుండా, స్వయంగా పంట నష్టాన్ని పరిశీలించి, తగిన నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ధైర్యాన్ని చెప్పి తన వంతు అండగా నిలిచారు.

**వేగేశన ఫౌండేషన్ ద్వారా సేవలు**

పార్టీలు, రాజకీయాలు వర్గాలకతీతంగా, దశాబ్ద కాలానికి పైగా, ప్రజలకు సామాజిక సేవలు అందించడంలో వేగేశన ఫౌండేషన్ ఎంతో మంచి పేరు తెచ్చుకుంది. ఎంతో ఖర్చు అవుతున్నా ఏమాత్రం లెక్క చేయకుండా, పేద ప్రజలకు సేవలు అందించటమే ధ్యే యంగా ఆయన చేస్తున్న కృషి అభినందనీయం.

**అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు, బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి, ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీరుస్తూ, దైవ సమానులుగా నిలిచారు. ఆయన గొప్ప మనస్తత్వాన్ని, గొప్ప ఆలోచనను, గౌరవించిన బాపట్ల నియోజకవర్గ పరిసర ప్రాంతాల పలువురు ప్రముఖులు, తమ వంతు సహకారాన్ని, అన్నా క్యాంటీన్ నిర్వహణకు అందజేస్తున్నారు.

**ప్రజలు తమ కష్టాలు చెప్పుకునేది నరేంద్ర వర్మకే**

తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బాపట్ల నియోజకవర్గము నుండి పోటీ చేయనున్న వేగేశన నరేంద్ర వర్మ, ప్రజల దృష్టిలో అత్యంత ఉన్నత స్థాయిలో ఉండటం గొప్ప విషయం.ఎవరైనా కష్టం వస్తే స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి వెళ్తారు. అటువంటిది బాపట్ల నియోజకవర్గ పరిధిలో కష్టం వస్తే చెప్పుకునేందుకు నరేంద్ర వర్మ దగ్గరకే అధికంగా ప్రజలు వెళ్లడం గమనార్హం.



**కరోనా కష్ట కాలంలో అందించిన చేయూత భేష్..**

కరోనా కష్టకాలంలో ప్రతి ఒక్కరికి, అన్ని రంగాల వారిని, తన వంతు ఆదుకున్న నాయకుడు నరేంద్ర వర్మ. పాత్రికేయ రంగానికే కాకుండా, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ తన వంతు, నిరంతర చేయూతనందించిన ఘనత నరేంద్ర వర్మకి దక్కుతుంది. అది చరిత్రలో ఖ చ్చితంగా నిలిచిపోయింది.

**అధికారంలోకొస్తే అభివృద్ధి మెరుగుపడటం ఖాయం**

ఏ అధికారం లేకుండా, ఎమ్మెల్యే కాకుండానే, లెక్క లేనన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్న నరేంద్ర వర్మ అధికారంలో కొస్తే అభివృద్ధి ఖచ్చితంగా, మెరుగు పడుతుందని అనటంలో ఏమాత్రం సందేహం లేదు. బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద మనస్సుతో ఆశీర్వదిస్తారని ఆశిద్దాం.

## ఫ్రై డే, డ్రై డే కార్యక్రమం




బి కోడూరు ప్రజా పాలన ప్రతినిధి: బి. కోడూరు 24.11.2023, శు క్రవారం ,హై స్కూల్, మరియు జూనియర్ కాలేజీ ఆవరణములో పోరు మామిళ్ళ మలేరియా సబ్ యూనిట్ అధికారి తక్కోలు నరసింహారెడ్డి పర్యవేక్షణ లో విద్యార్థుల తో అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియంత్రణ, డెంగు మలేరియా, చి కున్ గున్య, ఫైలేరియా జబ్బులగురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.. విద్యార్థులు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని స్కూల్ పరిసరాలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా తెలిపారు. వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్ పీ లు, ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దోమ లార్వా పరీక్ష లు చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రజల కు చెప్పాలని నరసింహారెడ్డి కోరారు... డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి దోమ లార్వా నియంత్ర ణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్ర తపట్ల ప్రజలను చై తన్య వంతులను చేయాలని ఆయన అన్నారు....జ్వరం, తల నొప్పి వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు. సీ జనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బందిని, యమ్ యల్ హెచ్ పీ ని ఆశా కా ర్య కర్త లను నరసింహారెడ్డి ఆదేశించారు...ఈ కార్యక్రమంలో స్కూల్ %ఌ%జూనియర్ కాలేజీ హెడ్ హెడ్ మాస్టర్, శ్రీ బషీర్ బాషా గారు, ఉపాధ్యాలు, హెల్త్ సూపర్ వైసర్ శ్రీ, వి. జాన్ విలియం గారు,, %ఒవ్%, కె. కుమారి, %ూచీవీ, ఒవ్%, ఆశీర్వాదమ్మ,ఆశా కార్యకర్త,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు....

## ఆస్ట్రేలియా ఆటగాడు మిచెల్ మార్ష్ పై భారత్‌లో ఎఫ్ఐఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇలా ఆ ట్రోఫీని అవమానించడంతోపాటు 140 కోట్ల మంది భారతీయుల మనోభావాలను గాయపరిచారంటూ ఉత్తర్‌ప్రదేశ్ అలీగఢ్‌కు చెందిన ఆర్‌టిఐ కార్యకర్త పండిట్ కేశవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ గేట్ పోలీసులు కేసును నమోదు చేశారు. మార్ష్ అలా చేయడం తీవ్రంగా బాధించింది: షమీమార్ష్ తీరుపై టీమిండియా సీనియర్ పేసర్ షమీ స్పందించారు. " మిచెల్ అలా చేయడం నన్ను తీవ్రంగా బాధించింది. ఎన్నో జట్లు వరల్డ్ కప్‌లో ట్రోఫీ కోసం పోరాడాయి. అలాంటి ట్రోఫీని తలమీద పెట్టుకోవాలి. అలాకాకుండా కప్‌పై కాళ్లు పెట్టడం నచ్చలేదు " అని షమీ అన్నారు. మిచెల్ అలా వరల్డ్ కప్‌పై కాళ్లు పెట్టిన ఫొటోలను ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడం కూడా విమర్శలకు దారి తీసింది.

## 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'ను ప్రారంభించిన గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)



'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' అనేది భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల క్రియాశీల ప్రమేయంతో సంపూర్ణ ప్రభుత్వ విధానంగా అవలంబించబడిందని ఆయన గమనించారు. దేశ ప్రజలు మరియు వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి ఈ ప్రచారం మరింత ఉపయోగపడు తుందని ఆయన అన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' ప్రచారంలో చురుగ్గా పాల్గొని అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను పొందేలా వారిని చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. అంతకుముందు, గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' మొబైల్ ఐఇసి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌ల లబ్ధిదారులను వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' అనే అంశంపై రూపొందించిన బుక్‌లెట్లు, క్యాలెండర్‌లను విడుదల చేశారు. శ్రీమతి క్రిస్టినా, ఛైర్‌పర్సన్, జిల్లా పరిషత్, గుంటూరు జిల్లా, శ్రీ కె. మనోహర్ నాయుడు, మేయర్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ ఎ. అయోధ్యరామి రెడ్డి, పార్లమెంటు సభ్యుడు, రాజ్యసభ, శ్రీమతి. ఎం. సుచరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ ఎం. గిరిధరరావు, హౌసింగ్ %ఌ% జిఎస్‌డబ్ల్యుఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ అజయ్ జైన్, భారత ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి శ్రీ పీయూష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గుంటూరు జిల్లా కలెక్టర్ %ఌ% జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ ఎం. వేణు గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు.

## స్పీడ్ పెంచిన ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

విశాఖలో ఏ శాఖ కార్యాలయం ఎక్కడ రానుందంటే..వ్యవసాయ,సహకార శాఖ – ఎండాడ,పీఎం పాలెం పోస్ట్
పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ – హనుమంతవాక,ఆదర్శ్ నగర్‌వైద్యారోగ్య శాఖ – హనుమంతవాకహోంశాఖ – కృష్ణా నగర్,మహరాణిపేటపరిశ్రమల శాఖ – గవర కంచరపాలెంపట్టణాభివృద్ధి శాఖ – దుర్గానగర్,అరిలోవ,ఎంవీపీ కాలనీ,పెందుర్తి,మద్దిల పాలెం,సిరిపురం సర్కిల్‌దేవదాయశాఖ – సింహాచలంపాఠశాల విద్యాశాఖ – భీమునిపట్నంరవాణా,రోడ్లు–భవనాలు – మర్రిపాలెంగిరిజన సంక్షేమ శాఖ – రుషికొండఅధికారుల నివాసాలకు గుర్తించిన భవనాలివేఫారెస్ట్ గెస్ట్ హౌస్ – విశాలాక్షి నగర్‌పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ గెస్ట్ హౌస్ – కైలాసగిరిజలవనరుల శాఖ గెస్ట్ హౌస్ – పెద వాల్తేరుటూరిజం గెస్ట్ హౌస్ – హరిత రిసార్ట్స్
మిలీనియం టవర్స్ లో ఏర్పాటుచేసే క్యాంప్ ఆఫీసులివే..జీఏడి,ఇంధన,ఆర్థిక శాఖ,ప్లానింగ్,న్యాయశాఖ,ఉన్నతవిద్యా శాఖ,గృహనిర్మాణ శాఖ,బీసీ సంక్షేమ శాఖ,పౌరసరఫరాల శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,కార్మికశాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ,సోషల్ వెల్ఫేర్,ఆర్టీజీఎస్.

## మోపిదేవికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు




విజయవాడ: రితిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో మోపిదేవి శివశంకరరావును లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో సన్మానించడం జరిగింది. జాతీయ మత్స్యకారుల సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సామాజిక విశ్లేషకునిగా, సభా కార్యక్రమాల నిర్వాహ కునిగా, వ్యాఖ్యాతగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా వివిధ రంగాల్లో చేసిన కృషికి గాను రితిక ఫౌండేషన్ వారు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో సత్కరించారు అవార్డు రావడం సంతోషాన్నిచ్చిందని, ఈ అవార్డు తన సామాజిక బాధ్యతను మరింత పెంచింది అవార్డు గ్రహీత మోపిదేవి శివశంకరరావు తెలియజేశారు

# డిగ్రీలు పూర్తియినా వసతి దీవెన రావడంలేదు

**విద్యార్థి సంఘం నేత పుల్లలరేవు మంజునాథ్**

**పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి**



నార్పల: ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని విద్యార్థి సంఘం నేత మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న వసతి దీవెన అంటూ విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్ లో జమ చేస్తానని చెప్పి అదేవిధంగా నార్పల మండలానికి వచ్చి వసతి దీవెన డబ్బులు విడుదల చేసి పది రోజులు గడుస్తున్న. కనీసం డిగ్రీ విద్యార్థుల సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ తల్లిదండ్రుల అకౌంట్లు లో జమ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉన్నత విద్యపై కక్ష కట్టి ఉన్నత విద్యను పూర్తిగా నాశనం చేసే విధంగా చర్యలు చేపట్టింది ఉదాహరణకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో పీజీ ప్రవేశాలు పొందిన ఏ విద్యార్థి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లు ఇవ్వకుండా ఆపివేయడం జరిగింది దీని ద్వారా బడుగు బలహీన వర్గాలు ఉన్నత విద్యకు దూరం కావాల్సి వస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి విద్యార్థులకు ఇస్తున్నటువంటి స్కాలర్షిప్లను ఇవ్వకుండా తన ఏదో ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ జగనన్న విద్యా దీవేన జగనన్న వసతి దివవేన అంటూ తప్పుడు ప్రచారం చేసుకుంటూ విద్యార్థులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఏ విద్యార్థి కూడా స్కాలర్షిప్లు ఇవ్వకుండా రాష్ట్రంలోని ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది అని అన్నారు.

## జిల్లా పర్యటనకు పురంధేశ్వరి




రణస్థలం:ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నేడు శుక్రవారం నాడు జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా రణస్థలం మండలం రామతీర్థాలు జంక్షన్ వద్ద బీజేపీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షులు, ఎచ్చెర్ల నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు ఆమెను ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమాలలు వేసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని పలు సమస్యలతో పాటు, విజయనగరం పార్లమెంటరీ పరిధిలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల బిజెపి నాయకులు కార్యవర్గ సభ్యులు విజయనగరం జిల్లాలోని నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు

## కంబాల శివలీల ఆధ్వర్యంలో వికలాంగులకు అన్నదాన కార్యక్రమం



గుర్రంపోడు:ప్రజాపాలన ప్రతినిధి :నల్లగొండ పట్టణంలోని నాగం హాస్పిటల్ మార్కెటింగ్ ఇన్చార్జి బొల్లెపల్లి హనుమంతు-సుజాత దంపతుల కుమార్తె లాస్య పుట్టినరోజు సందర్భంగా సామాజిక కార్యకర్త కంబాల శివలీల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని లతీఫ్ సాహెబ్ దర్గా వద్ద 40 మంది వికలాంగులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివ లీల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పెళ్లిరోజు,పుట్టినరోజు సందర్భంగా సమాజంలోని వికలాంగులకు, నిర్భాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణెమ్మ,పెంటమ్మ, లింగయ్య,సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## దనేకుల సుబ్బారావు ని పరామర్శించిన ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)



విజయవాడప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ధనేకుల సుబ్బారావు ని కంసలిపేటలోని వారి స్వగృహంలో పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ నాయకులు బేగ్ , పశ్చిమ నియోజకవర్గ డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా నాయకులు పలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి జన్మదిన వేడుకలు



గుడివాడ : ప్రజా చైర్మన్‌గా ప్రజల చేత గుర్తింపు పొందిన మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు 55 వ జన్మదినోత్సవ వేడుకలు అయన అభిమానుల మధ్య నిర్వహించారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని యలవర్తి స్వగృహంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, నెరుసు చింతయ్య, పొట్లూరి కృష్ణారావు, శౌంఠి రామకృష్ణ, తూర్పు కృష్ణా డెల్టా మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, గుడివాడ భీమేశ్వరస్వామి వారి దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాలహరి రాంబాబు, మేరుగు మెజేష్, టిడిపి నాయకులు మిక్కిలినేని రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు యలవర్తి చార్టిబుల్ ట్రస్టు సభ్యులు మిక్కిలినేని రమేష్, వడ్డాది రాజేష్‌లు యలవర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. అనంతరం యలవర్తి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో బేతవోలులోని శాంతి వృద్దుల ఆశ్రమంలో వృద్దులకు చీరలు, పండ్లు, అన్నదానం, ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి ఏర్పాటు చేశారు. పట్టణంలో పలు ప్రాంతాలలో అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ కేక్‌ను యలవర్తి కట్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాలలో యలవర్తి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. వెనిగండ్ల రాము అధ్వర్యంలోమాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు పురష్కరించుకుని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము తన అనుచరులతో కలసి యలవర్తికి పూలమాలలతో సత్కరించారు.

# గుణదల మాత దీవేనలు ప్రతి ఒక్కరిపై ఉంటాయి: బిషఫ్ తెలగతోటి రాజారావు



గుడివాడ : తెలుగు రాష్ట్ర ప్రజలపై గుణదల మాత దీవేనలు ఎప్పుడు తొడుగా ఉంటాయాని విజయవాడ కతోలిక మేత్రాసన బిషప్ తెలగతోటి రాజారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ మాత (ఆర్‌సియం) దేవలయంలో వికారేట్ పరిధిలోని విచారణ గురువు గుజ్జుల మైఖేల్ అధ్వర్యంలో ప్రతేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమలకు పలు విచారణలోని ఆర్‌సియం విశ్వాసులకు గుణదల మాత పుణ్యక్షేత నూరు వసంతాల పండుగను పురష్కరించుకుని బిషఫ్ తెలగతోటి రాజారావు ప్రతేక దివ్య పూజ బలిని సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుణదల మాత ప్రాత ఏమిటి అమె భక్తులకు ఎంటువంటి సహాయం అందజేయడం జరిగింది. తెలుగు రాష్ట్రలో మరియ్యమాత పుణ్యక్షేత్రలలో ప్రధమంగా ఉన్న గుణదల మాత విజయవాడలో వేలసి 99 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. 100వ సంవత్సరాలు ఫిబ్రవరి 11వ తేదికి చేరుకుటాయన్నారు. దానిని పురష్కరించుకుని విజయవాడ మేత్రాసనం పరిధిలోని వికారేట్‌లలో మేరిమాత పండుగకు ఏమిధంగా సిద్ధపడలో తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఫాదర్లు మువ్వల ప్రసాద్, కోనకళ్ళ మరియన్న, గ్రాబియేల్, ఏలేటి జయరాజు, లూయిస్‌రాజు, సహయ గురువు జాన్‌హరిష్, కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి జ్యోషి, రెబ్బా బాలరాజు, రావూరి రాజు, దాసే మోహనరావు, వీరాబత్తిన జీవరత్నం, ఉపదేశకులు అంతోని, క్రీసురాజు, సబ్బాషీన్, స్వామిదాసు, సిష్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలను పూర్తిస్థాయిలో మోసం చేసిన ఘనుడు జగన్‌మోహనరెడ్డి: టిడిపి ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు



గుడివాడ : దళితుల మేనమాను అని చెప్పి దళితులను రాజకీయ చరిత్రలో ఏ పార్టీ కూడ ఇంత మోసం చేయాలేదని, దళితులపై దాడులు, హత్యలు శిరోమండనాలు చేసిన ఘనుడు వైయస్ జగన్‌మోహనరెడ్డి మాత్రమేనని టిడిపి ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ అగ్రహాం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ దళితులు జగన్‌మోహనరెడ్డిని నమ్మి గెద్దేను ఎక్కిస్తే దళితుకు ఉన్న 27 సంక్షేమ పథకాలను తొలగించిన ఘనుడుడన్నారు. జగన్ దళితుల పట్ల వ్యవహరిస్తున తీరుపై ఈ నెల 30వ తేదిన విజయవాడలోని బెంజి సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలోలో దళిత శంఖరావం సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు వెనకబడిని కులాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కంచర్ల సుధాకార్, బుంగా జాన్, మద్దాల ఇసాక్, తేరా మార్కురాజు, దగాని లెలిన్, ఎర్ సాల్మన్‌రాజు, కూమార్‌రాజా, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి

**అభివృద్ధిని విస్మరించిన వైసీపీ**

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**




పల్నాడు జిల్లా నరసరావుపేట నవంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి.): రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. అభివృద్ధిని విస్మరించిన వైసీపీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక కాకతీయ నగర్లో జరిగిన "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'' కార్యక్రమంలో డా.చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వైసీపీ వైఫల్యాలను గుర్తు చేస్తూ అవగాహన కల్పించారు. సంక్షేమం,అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్ విస్మరించాడన్నారు. వైసీపీ పాలన వచ్చి ఐదేళ్లు ముగుస్తున్నా రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. పేదలకు అందించే సంక్షేమ పథకాల అమలుకు ఎన్నో నిబంధనలు పెట్టి పేదలకు లబ్దిని దూరం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు జగన్ భారంగా మారిపోయాడన్నారు. అందుకే జగన్ను ఎందుకు ఇంటికి పంపుదామా అంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని గ్రామాలన్నీ మురికి కూపాలుగా మారాయన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు క్లస్టర్ ఇన్-ఛార్జ్ కావూరి శ్రీనివాసరావు,యూనిట్ ఇన్-ఛార్జ్ చిక్కిలి మస్తాన్ వాలి,బూత్ కన్వీనర్ పెండ్యాల అప్పారావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పునాటి శ్రీనివాసరావు,పొదిలి కోటయ్య,బండ్ల నరసింహారావు,గొల్లపూడి శేషయ్య,పూర్ణ,కాకతీయ నగర్ మహిళలు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీలో పాలకవర్గ సమావేశం



గోకవరం ప్రజా పాలన నవంబర్ 24:మండల కేంద్రమైన గోకవరం గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం శుక్రవారం పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ పాలకవర్గ సమావేశంలో గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందిస్తూ కోతులను పట్టుకుని అడవి ప్రాంతానికి తరలించాలని కార్యవర్గ సభ్యులందరూ తీర్మానం చేశారు. అందుకు ఫారెస్ట్ అధికారులకుతెలపాలని కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు అనంతరం పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ నుండి నీరు వృధా కాకుండా ఆ నీరు గ్రామ ప్రజలకు సరఫరా అయ్యేవిధంగా చేపట్టిన చర్యల్లో భాగంగా సుమారు 30 వేల రూపాయలు ఖర్చు చేసి పైప్లైన్ రిపేర్ చేయించడం జరిగింది. శుక్రవారం సర్పంచ్ తో కలిసి కార్యవర్గ సభ్యులందరూ ఆ పైపులను పనులను పరిశీలించారు. ఫారెస్ట్ అధికారుల సహాయం కోరవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు. మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి. వార్డు సభ్యులు తుమ్మల శివాజీ పులపర్తి సురేఖ , బొడ్డపాటి వీర చంద్రం పదులం అప్పారావు.

## అంబేద్కర్ భవన ప్రారంభోత్సవం త్వరగా చేపట్టాలి



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : బద్వేల్ పట్టణంలో 53 లక్షల రూపాయలతో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భవన ప్రారంభోత్సవం త్వరగా చేపట్టాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి కోరారు దాదాపు 12 సంవత్సరాల నాడు పూర్తయిన భవనం నేటికీ ప్రారంభోత్సవం నేర్చుకోక అన్యక్రాంతంగా ఉండటంవల్ల అందు అసంఘిక కార్యక్రమం జరిగే ప్రమాదం ఉందని అధికారులకు ప్రజా ప్రజలకు ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందని ఈ విషయమై బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధ ఎమ్మెల్యే నిధుల నుండి 15 లక్షలు కేటాయించడం అభినందనీయమని అభినందనీయమని ఆ 15 లక్షల వల్ల కొంతమేర కాంపౌండ్ వాళ్ళు పూర్తయిందని ఇంకా అసంతృప్తిగా ఉండడం వల్ల అడా చైర్ పర్సన్ సింగసాని గురు మోహన్ 20 లక్షల కేటాయించిన కేటాయించడం జరిగిందని ఆ నిధులు కాకుండా అంబేద్కర్ భవనం లో ఫర్నిచర్ నీటి వసతి లేకపోవడంతో అక్కడ కార్యక్రమాలు జరిగినా దానికి వీలులేదని వెంటనే అధికారులు నిధులు విడుదల చేసి పూర్తిస్థాయిలో ఉపయోగం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు దళితులు సభలు సమావేశాలు చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకున్న దానికి అంబేద్కర్ భవనం ఎంతో ఉపయోగపడుతుందని అంబేద్కర్ జయంతి నాటికైనా మౌలిక వసతులు కల్పించాలని కోరారు భవన ప్రారంభోత్సవానికి అధికారులు చొరవ చూపి తొందరగా భవన ప్రారంభోత్సవానికి కృషి చేయాలి అన్నారు లక్షల రూపాయలతో కట్టించిన భవనం నిరుపయోగంగా ఉండడం వల్ల అక్కడ సమావేశంలో జరుపుకునే దానికి వీలులేదని మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు అంబేద్కర్ భవనంలో జరుపుకున్న దానికి అధికారులు చొరవ చూపాలన్నారు.

## సంక్షేమ సారథినిమళ్లీ గెలిపించుకుందాం

**బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి**



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి అన్నారు, గోడ్లవీడు పంచాయతీ సచివాలయంలో శుక్రవారం ఎంపీడీవో వెంగముని రెడ్డి, సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు,తొలుత గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు, అనంతరం గ్రామంలో వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు, ప్రజలకు బుక్ లేట్ లను పంపిణీ చేసి ప్రభుత్వం ద్వారా సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు, ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నిటిని అవినీతికి తావు లేకుండా పథకాలను అమలు చేశామన్నారు టిడిపి నేతలు లాగా మాయమాటలు చెప్పే అలవాటు తమకు లేదని మాట ఇచ్చామంటే కచ్చితంగా ఎంత కష్టమైనా అమలు చేస్తామని చెప్పారు, రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ప్రజాసంక్షేమం కోరే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరొకసారి సీఎంగా చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు, మేకల రత్నకుమార్, సింగల్ విండో చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, వ్యవసాయ సలహా అధ్యక్షులు పోచం రెడ్డి రఘురాం రెడ్డి, రామకృష్ణారెడ్డి సచివాలయ సిబ్బంది గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు,

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 25, నవంబరు 2023

## దేశవ్యాప్త మహా ధర్నాను జయప్రదం చేయండి

భారతదేశ వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చింది. రైతాంగం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించారు. కాని మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించలేదు. వారిపై మోపిన 45 వేల అక్రమ కేసులు నేటికీ రద్దు చేయలేదు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. బడ్జెట్‌లో ఉపాధి పథకం నిధులకు 25 శాతం కోత కోసి ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తున్నది. వ్యవసాయ కూలీల పని రోజులు పడిపోయాయి, ఆదాయం తగ్గిపోయింది. కౌలుదారులకు కనీస రుణాల చెల్లింపు అవకాశం లేదు. గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలకుపైగా కార్మిక, కర్షక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నది. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నడూ లేనటువంటి ముప్పేట దాడిని కార్మిక, కర్షక వర్గాలు ఎదుర్కొంటున్నాయి. ఈ విధానాలను ఓడించాలని, మోడీని అధికారం నుంచి దించాలనే నినాదంతో మహా ధర్నా జరగబోతున్నది.కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రాష్ట్ర రాజధానుల్లో మహా ధర్నా నిర్వహించాలని 500 రైతు సంఘాలకు నాయకత్వం ఇస్తున్న 'కిసాన్ సంయుక్త మోర్చా' మరియు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నవంబర్ 27 ఉదయం 10 గంటల నుంచి 28 సాయంత్రం 6 గంటల వరకు నిరవధిక నిరసన ధర్నా జరుగుతుంది. భారతదేశం వ్యవసాయ దేశం. 65 శాతం జనాభా ఉపాధి వ్యవసాయంపైనే ఆధారపడి వుంది. ఇదే అమెరికాలో కేవలం 2 శాతం మాత్రమే. భారతదేశ వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చింది. రైతాంగం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించారు. కాని మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించలేదు. వారిపై మోపిన 45 వేల అక్రమ కేసులు నేటికీ రద్దు చేయలేదు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. బడ్జెట్‌లో ఉపాధి పథకం నిధులకు 25 శాతం కోత కోసి ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తున్నది. వ్యవసాయ కూలీల పని రోజులు పడిపోయాయి, ఆదాయం తగ్గిపోయింది. కౌలుదారులకు కనీస రుణాల చెల్లింపు అవకాశం లేదు. గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలకుపైగా కార్మిక, కర్షక వ్యతిరేక%ొా%కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నది. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నడూ లేనటువంటి ముప్పేట దాడిని కార్మిక, కర్షక వర్గాలు ఎదుర్కొంటున్నాయి. ఈ విధానాలను ఓడించాలని, మోడీని అధికారం నుంచి దించాలనే నినాదంతో మహా ధర్నా జరగబోతున్నది. గత రెండు నెలల నుంచి దేశవ్యాప్తంగా ఈ విధానాలపై ఉమ్మడి ప్రచారం సాగుతున్నది. గత ఏప్రిల్ 5వ తేదీన 'చలో ఢిల్లీ' సందర్భంగా కార్మిక కర్షక సంఘాలు ఐక్యతను ప్రదర్శించాయి. భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు, సామాజిక అభివృద్ధికి రిజర్వేషన్లు కల్పించడం, అన్ని రంగాల్లో స్వయం సమృద్ధిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పట్టుగొమ్మలుగా తోడ్పడ్డాయి. చంద్రయాన్-2 విజయంలో భారతదేశ పారిశ్రామిక స్వయం సమృద్ధి స్పష్టంగా తెలుస్తుంది. కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అమ్మేస్తాం లేదా మూసేస్తాం అనే తప్పుడు విధానాన్ని కేంద్ర బిజెపి చేపట్టింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక ఐక్యతతో జరిగే పోరాటమే నేటి మహా ధర్నా. కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకున్న కొన్ని ముఖ్య నిర్ణయాలను పరిశీలిద్దాం. ఒక్క 2023 సంవత్సరంలోనే కార్పొరేట్ కంపెనీలు ఇంతవరకు ప్రభుత్వ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు రూ.2.14 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. దీనితో కేంద్రం ఇప్పటి వరకు మొత్తం రూ.15.32 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను రద్దు చేసింది. ఇదే కాలంలో సాంసంగ్, విస్ట్రాన్ మరియు అనేక ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాల పేరుతో రూ.1.97 లక్షల కోట్లను నేరుగా చెల్లించింది. ఈ డబ్బంతా సాధారణ ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్నవే. అదానీ, అంబానీలతో సహా ఈ రుణ మాఫీలో భాగస్వాములే. పేద ప్రజల పొట్టలు కొట్టి కార్పొరేట్లను మేపే విధానాన్ని మోడీ అనుసరిస్తున్నారు. కాకులను కొట్టి గద్దలకు వేయడమంటే ఇదే. భారతదేశ సముద్ర భాగంలో 2.23 లక్షల కిలోమీటర్ల పరిధిలో చమురు, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీయడానికిగాను 26 బ్లాకులను ఈ నవంబర్‌లో ప్రైవేటీకరించనుంది. గనుల చట్టాన్ని సవరించి గనులలోని ఖనిజాలను వెలికి తీయడానికి ప్రైవేటు వారికి కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి అనుమతులు ఇచ్చింది. గనులు తవ్వి ఖనిజాలు తీయడానికి ప్రైవేటు కంపెనీలు ముందుకు రాలేదు. అందువల్ల ప్రభుత్వం ఇప్పటికే తవ్విన గనుల నుంచి ప్రైవేటు వారు ఖనిజాలు తీసుకునే అవకాశాలు కల్పిస్తూ ఇటీవల సవరణలు చేశారు. భూగర్భంలోని బొగ్గును తవ్వడానికి ప్రైవేటు వారికి 25 శాతం నిధులను ప్రోత్సాహకంగా ఇస్తామన్నారు బొగ్గు శాఖా మంత్రి. రాయల్టీ 12 శాతం నుంచి 3 శాతానికి తగ్గించారు. సముద్ర గర్భంలోని పెట్రోలియం, గ్యాస్ నిక్షేపాలను మరియు గనుల నుంచి అన్ని ఖనిజాలను హారతి కర్పూరంలా బంగారు పళ్లెంలో పెట్టి మరీ బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అప్పగిస్తున్నది. దేశ సంపద ఎవరబ్బ సొమ్ము? బిజెపి 5 సంవత్సరాల పాటు అధికారంలో ఉండడమంటే దేశ సంపదకు బాధ్యత వహించాలి. ప్రజల సంపదను కాపాడాలి. అంతేగాని ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడం దుర్మార్గం. భారత రైల్వేలో ప్రయాణం ప్రపంచంలోకెల్లా అతి చౌకయినది. ఇప్పటి వరకు 43 శాతం రైల్వే ప్రయాణీకులకు కేంద్ర ప్రభుత్వం ప్రయాణ ఖర్చులో రాయితీ ఇస్తున్నది. సరుకులను ప్రజలకు చౌకగా రవాణా చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైళ్లను ప్రజా సంక్షేమం కోసం నడిపిస్తున్నది. కానీ నేడు వ్యాపారం కోసమే నడపాలనే లక్ష్యాన్ని నిర్ణయించింది. ప్యాసింజర్ రైళ్లను ఎత్తివేయడం, ఏసి కోచ్‌లను పెంచడం, 400 రైల్వే స్టేషన్లను, చుట్టూ ఉన్న స్థలాలతో సహా ప్రైవేటు వారికి అప్పగించడం రైల్వే ప్రైవేటీకరణలో భాగమే. దీనివలన ప్రజలకు రైల్వే సౌకర్యాలు తగ్గిపోతాయి. ప్రజలపై భారాలు పెరుగుతాయి. అలాగే విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. దేశమంతా 80 లక్షల కోట్ల విలువ కలిగిన విద్యుత్ పంపిణీని అదానీ, టాటా, జిందాల్ వంటి ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**


# ముస్లింల జీవితాలను మార్చని పాలకుల విధానాలు



ముస్లింల జీవితాలను మార్చేందుకు తన హయాంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశామని నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఘనంగా చెప్పుకున్నారు. ఈ నెల 23న షాదీ తోఫా ప్రకటించారు. అయితే ఆయన పాలనలో రూపొందించిన మైనారిటీ సబ్‌ప్లాన్ అమలు గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించడంలేదు. తనకు అధికారం ఇస్తే ముస్లింలకు అనేక కానుకలు ఇస్తానని ప్రధాన ప్రతిపక్ష నేత మరోసారి చెబుతున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ముస్లింల జీవితాలను మార్చలేవని అనుభవం నేర్పుతున్నది. అయినా ఈ పార్టీలు మరలా అలాంటి హామీలే ఇస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో 11.5 శాతం మంది మైనారిటీలు ఉన్నారు. అందులో 10 శాతం మంది ముస్లిం మైనారిటీలు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన పూర్తయితే ఈ సంఖ్య మరింత స్పష్టంగా తెలిసే అవకాశం ఉంది. విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమం, వైద్యం తదితర రంగాలన్నిటిలో ముస్లింలు వెనుకబడి ఉన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉన్న ముస్లింలలో ఇప్పటికీ 43 శాతం మంది నిరక్షరాస్యులు, డిగ్రీ ఆపైన చదువుకున్న వారు కేవలం 6.96 శాతం. ఐఎఎస్ లలో 3, ఐఎఫ్ఎస్ లలో1.8, ఐపిఎస్ లలో 4, రైల్వే ఉద్యోగాల్లో 4.5, పోలీసు శాఖలో 6 శాతం మంది మాత్రమే ముస్లింలు ఉన్నారు. ఈ నాటికీ బాలకార్మికుల్లో 40 శాతం మంది ముస్లిం పిల్లలు ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుంది. ఎన్నికల సందర్భంగా ముస్లింల ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టేందుకు పాలక పార్టీల నాయకులు మసీదులకు వెళ్లడం, టోపీలు ధరించడం లాంటి విన్యాసాలు చేసేందుకు పోటీలు పడతారు. అనేక హామీలు ఇవ్వడం ఆ తరువాత వాటిని అమలు చేయకపోవడం పాలక పార్టీలకు అలవాటుగా మారింది. కేంద్రంలోని బిజెపి మతం ఆధారంగా ముస్లింలను వేరు చేసి, ప్రజల మధ్య శతృత్వాన్ని నూరిపోసి రాజకీయ లబ్ధి పొందేందుకు నిత్యం ప్రయత్నిస్తూనే ఉంది. ఒకవైపు అమలుకాని హామీలు, మరోవైపు విద్వేష ఘర్షణలు ముస్లింల జీవితాలను మరింతగా దిగజారుస్తున్నాయి. ముస్లింల జీవితాలను మార్చేందుకు తన హయాంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశామని నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనంగా చెప్పుకున్నారు. ఈ నెల 23న షాదీ తోఫా ప్రకటించారు. అయితే ఆయన పాలనలో రూపొందించిన మైనారిటీ సబ్‌ప్లాన్ అమలు గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించడంలేదు. తనకు అధికారం ఇస్తే ముస్లింలకు అనేక కానుకలు ఇస్తానని ప్రధాన ప్రతిపక్ష నేత మరోసారి చెబుతున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ముస్లింల జీవితాలను మార్చలేవని అనుభవం నేర్పుతున్నది. అయినా ఈ పార్టీలు మరలా అలాంటి హామీలే ఇస్తున్నాయి. అమలుకు నోచుకోని మైనారిటీ సబ్‌ప్లాన్‌ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపొనెంట్ యాక్ట్-2022ను ప్రభుత్వం 2022 ఏప్రిల్ 20న ప్రకటించింది. రానున్న పది సంవత్సరాల్లో మైనారిటీల అభివృద్ధి, సామాజిక గౌరవం కోసం వారి జనాభా ఆధారంగా నిధులు కేటాయిస్తామని ఇందులో చెప్పారు. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో మైనారిటీల కోసం పది శాతం నిధులు కేటాయించాలి. ఈ సంవత్సరం మన రాష్ట్ర బడ్జెట్ రూ.2,79,279.27 కోట్లు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి మరియు మైనారిటీల సంక్షేమానికిగాను మొత్తానికి కలిపి కేటాయించినది రూ. 51,292 కోట్లు. మైనారిటీల సంక్షేమానికి 2020-23 బడ్జెట్‌లో రూ. 1330 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం రూ.750 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే గతం కంటే 44 శాతం తగ్గించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 23 వేల కోట్లు మైనారిటీల కోసం ఖర్చు చేశామని చెప్పింది ప్రత్యేకంగా మైనారిటీల కోసం చేసింది కాదు. అందరికీ అమలవుతున్న నవరత్నాల్లో భాగంగా ముస్లింలకు అందుతున్న సంక్షేమ పథకాల లెక్కలు వేరు చేసి చెబుతున్నారు. ఉదా: 2022-23 సంవత్సరంలో (2022 డిసెంబర్ వరకు చేసిన ఖర్చు) జగనన్న విద్యా దీవెన పథకం కింద 66,459 మంది మైనారిటీలకు రూ.130.96 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద రూ.67.79 కోట్లు, జగనన్న అమ్మఒడి కింద రూ.90.70 కోట్లు, వైఎస్సార్ వాహనమిత్ర రూ.4.92 కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కింద రూ.549 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద రూ.82 కోట్లు నిధులు మైనారిటీ పేదలకు ఇచ్చినట్లు చెబుతున్నారు. వాస్తవంగా ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.11 లక్షల కోట్లు. మైనారిటీలకు అమలైన అన్ని రకాల సంక్షేమ పథకాలకు కలిపి చూసినట్లయితే వారికి అందింది రూ.23 వేల కోట్లు. అంటే కేవలం 2 శాతం నిధులు మాత్రమే. జనాభా ప్రకారం పది శాతం నిధులు కేటాయించి వుంటే లక్ష పదివేల కోట్లు ఖర్చు చేయాల్సివుండేది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాది మైనారిటీ కార్పొరేషన్‌కు రూ. 84 కోట్లు కేటాయించి అమలు చేయలేదు. దుల్హన్ పథకం (పేద ముస్లింల పెళ్ళి సహాయం) 48,693 మందికి అందాల్సిన సహాయాన్ని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిపివేసింది. చివరకు 2022లో హైకోర్టు జోక్యం చేసుకుంటే వైఎస్సార్ షాదీ తోఫా పేరుతో 2,200 మందికి సహాయం చేశారు. ఈ నెల 23న మరోసారి ఈ తోఫా ప్రకటించారు. రంజాన్ తోఫాకు కేవలం రూ.1.6 కోట్లు అంటే సగటున రెండు వందల రూపాయలు ఇచ్చి పండుగ చేసుకోమంటున్నారు.మైనారిటీ సబ్‌ప్లాన్ ప్రకారం పది శాతం నిధుల కేటాయించి ఖర్చు చేసి వుంటే ముస్లింల పరిస్థితి ఖచ్చితంగా మెరుగ్గా వుండేది. రాష్ట్రంలో స్వల్ప ఆదాయం వచ్చే వారిలో 62 శాతం మంది ముస్లింలే ఉన్నారు. వీరు ఎక్కువ భాగం పట్టణాల్లో, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాసం ఉంటూ మెకానిక్‌లుగా, మోటార్ కార్మికులుగా, తోపుడబండ్ల వ్యాపారులుగా, ఇంటిపనివారుగా, దర్జీలుగా, హోటల్, బీడీ కార్మికులుగా అసంఘటితంగా జీవిస్తున్నారు. వచ్చే ఆదాయం తక్కువ కావడంతో సహజంగానే విద్య, వైద్యం కొనగలిగే శక్తి తక్కువగా ఉంటుంది. అందుకే ముస్లింలలో నిరక్షరాస్యత, దారిద్ర్యం ఎక్కువగా వుంటుంది. ఈ సమస్యలను నిర్మూలించకుండా ముస్లింల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? తన క్యాబినెట్‌లో రెండుసార్లు మైనారిటీ వ్యక్తికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చానని ముఖ్యమంత్రి చెప్పుకోవడం రోగం ఒకటైతే మందు మరొకటి అన్నట్లుగా ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి తన పాలనాకాలంలో అమలు చేయలేదు. నాడూ మంత్రి పదవులు, స్పీకర్ పోస్టుల గురించి గొప్పలు చెప్పుకున్నారు. కొందరికి వచ్చే ఈ పదవుల వల్ల ఆయా తరగతుల్లోని ప్రజలు ఎలా అభివృద్ధి అవుతారో ఏలినవారికే ఎరుక మైనారిటీల పరిస్థితులపై కమిషన్లుదేశంలో మైనారిటీల పరిస్థితులపై ప్రభుత్వాలు వివిధ కమిషన్లను ఏర్పాటు చేశాయి. ఈ కమిషన్లన్నీ మైనారిటీలు అందులో ముస్లింల పరిస్థితుల గురించి ఆశ్చర్యపోయే నివేదికలు ఇచ్చాయి. ముస్లింలు విద్యా, ఉపాధి రంగాల్లో బాగా వెనుకబడ్డారని, వీరి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని 1983లో కేంద్ర ప్రభుత్వం నియమించిన గోపాల్‌సింగ్ కమిషన్ సిఫారసు చేసింది. వీరితో పాటు బౌద్ధుల గురించి చెప్పింది. బౌద్ధులను మాత్రం షెడ్యూలు కులాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలకు 15 సూత్రాల పథకాన్ని ప్రకటించి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసింది. 2004లో వామపక్షాల మద్దతుతో ఏర్పడిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం మైనారిటీ మతాలకు చెందిన ప్రజల స్థితిగతులపై జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ మరియు రంగనాథ్ మిశ్రా కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దేశమంతటా విస్తృతంగా పర్యటించి "ముస్లింలు సగటు పౌరుల కంటే అన్ని రంగాల్లోనూ తీవ్రంగా వెనుకబడినారు. కొన్ని అంశాల్లో దళితుల కంటే ఘోరమైన పరిస్థితుల్లో ఉన్నారు. సంక్షేమ పథకాల్లో, ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు అందాల్సిన వాటా ప్రకారం వీరికి అందడంలేదు" అని స్పష్టంగా నివేదించాయి. 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ ముస్లిం మహిళల్లో నిరక్షరాస్యులు ఎక్కువని, బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీరిలో స్వంత వ్యవసాయ భూమి లేని వారు అత్యధికులని చెప్పింది. ఈ స్థితి నుండి వారిని అభివృద్ధి చేయడానికి ముస్లిం మైనారిటీలకు 10 శాతం ఇతర మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వీరి వాటాకు తగ్గట్టుగా పొందేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని సిఫారసు చేసింది. అన్ని రంగాల్లో అత్యంత వెనుకబాటుకు గురైన ముస్లింలను ప్రస్తుత కేంద్రం బిజెపి ప్రభుత్వం శత్రువులుగా ప్రచారం చేస్తూ వారిని మరింత వెనుకబాటుకు గురిచేస్తున్నది.రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చినా అమలు చేయలేదు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలన తర్వాత 2022లో మైనారిటీ సబ్‌ప్లాన్ చట్టం చేసి దాని అమలుకు అవసరమైన నిధులు కేటాయించడంలేదు. కొంతమంది ముస్లిం నాయకులకు పదవులు ఇచ్చి అత్యధికమంది ముస్లింల అభివృద్ధికి చర్యలు తీసుకోకుండా సాధికారికత సాధించేశామంటున్నారు. రాష్ట్రంలో అధ్యాపకులు లేక ఉర్దూ పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉన్న కొద్దిపాటి మైనారిటీ విద్యాలయాలు తీవ్రమైన అసౌకర్యాల మధ్య మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. యునానీ వైద్య కళాశాలలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. వక్ఫ్ భూములు 65,773.63 ఎకరాలు ఉండగా అందులో 36 వేల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఈ భూములను ఆక్రమించుకున్న వారిలో అత్యధికులు రాజకీయ నాయకులు. వారి నుండి ఆ భూములను స్వాధీనం చేసుకుని పేద ముస్లింల అభివృద్ధికి ఉపయోగించవచ్చు. అలాంటి చర్యలు తీసుకోవడానికి గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా లేవు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ముస్లింలపై జరుగుతున్న దాడులను, పౌరసత్వ చట్టాలను, విద్వేష ప్రచారాలను వ్యతిరేకించకపోగా పార్లమెంట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరుస్తున్నాయి. ముస్లింల ఉపాధిని దెబ్బ తీస్తున్న ప్రభుత్వ విధానాలుప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు పేదలను మరింత పేదలుగా మారుస్తున్నాయి. ఈ విధానాలు అత్యధికమంది ముస్లింలు జీవిస్తున్న అనేక స్వయం ఉపాధి వృత్తులను ధ్వంసం చేస్తున్నాయి. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతున్నాయి. పట్టణాల్లో ముస్లింల జీవనోపాధిగా ఉన్న మెకానిక్, దర్జీ పనులు, బీడీ, ఆటో లాంటి వృత్తులు కుదించుకుపోతున్నాయి. కార్పొరేట్ మాల్స్ రావడంతో చిన్న వ్యాపారాలు, తోపుడుబండ్లపై ఆధారపడిన ముస్లిం కుటుంబాల బతుకులు దుర్భరంగా మారాయి. పట్టణ ప్రాంతాల్లో నివాస స్థలాలు లేక ముస్లింలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి అనేది ముస్లింల సామాజిక చైతన్య ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు సంఘటితం కావడం ఆవశ్యకం.

## రాష్ట్రం రాకమున్పు

రాష్ట్రం రాకముందు రాళ్ల చెలుక
కరెంటు లేని కాలం
నెర్రలిడిసిన నేల
పంట పండని బీడు చెలుకలు
ఎండిపోయిన ఊరి చెరువులు
ఊరిలో తాగునీటి కరువులు
సేద్యమంటే భయమై చెలక విడిసిన వైనం
అప్పులతో రైతు రాలిన రోజులు
దిన దిన గండమై దిక్కులు చూసిన నాడు
కరెంటు కోసం కావలి కాసిన రోజులు
రాత్రంతా బోరు కాడ నిద్రకాసెను నాడు
రైతునే నేడు రాజు చేసేను చూడు
నింగి గంగను ఏ భగీరథుడు తెచ్చేనో?
పొలములో పొంగి పారేగంగా
ఏటి నుండి నీటిని ఎవరు తెచ్చే
బక్కపలుచని భగీరథుడే కదా !
కొత్త కొత్త పథకాలు కోరి తెచ్చిండు
ఇంటింటికి సాయం అందజేసిండు
సకల జనులకోసం సంక్షేమ పథకాలు
రైతు బాధలు లేని రాష్ట్రమే మనది
కల్యాణ లక్ష్మి కారకుడు ఎవరు?



రైతు బీమా సృష్టించిన రాజు ఎవరు?
అమ్మలాంటి అభివృద్ధిని అడ్డుకుంటే
ఆకలి రాజ్యం ఆవహించినట్టే !

దేవరపాగ కృష్ణయ్య

# శివానగర్ సచివాలయ పరిధిలో 22కోట్లతో ప్రజలకు లబ్ధి..




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి :ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలతోనే. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, పి ఆర్ ఆర్ డి ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డిలుపేర్కొన్నారు.. కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శివానగర్ సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యధారెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పి ఆర్ ఆర్ డి ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేకూర్చే లాగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వైసిపి ప్రభుత్వం పాలనలో లబ్ధి పొందిన వారేనన్నారు... ఆయన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలను తెచ్చిపెడుతున్నారని, ఈ పథకాలని వాలంటీర్లు వైసీపీ నాయకుల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా వారు బాధ్యత వహిస్తున్నారన్నారు.. బద్వేల్ మున్సిపాలిటీ శివానగర్ సచివాలయ పరిధిలోని 22కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు.. 12 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 9 కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు...తొలిత ఆ సచివాలయం పరిధిలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు... ఇప్పటివరకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అన్న వివరాలన్నీ ఆ జాబితాలో క్షుణ్ణంగా ఉన్నాయి... అనంతరం వైయస్ఆర్ పార్టీ జెండాను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, ఏసియన్ న్యూస్ అధినేత రాగి మాను ప్రతాప్ కుమార్, జేఏసీ కన్వీనర్ యద్ధారెడ్డి, కౌన్సిలర్లు మౌలాలి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ముఖ్య నేతలు కార్యకర్తలు, సచివాలయ అధికారులు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.


## ప్రపంచంలోనే మొదటి స్థానంలో బాపట్ల అమ్మాయి

Lingua Libre

బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 24: అంతర్జాలంలోని వికీపీడియా ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లో మనం కోరిన సమాచారాన్ని అందిస్తుంది. కొందరు నిత్యం దీనిలో వ్యాసాలు రాస్తూ వివిధ రకాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తుంటారు. ఇందులో భాగంగా 'వంద రోజుల్లో వంద వ్యాసాలు' రాయాలన్న సవాల్ ను స్వీకరిస్తుంటారు. అలా పోటీ పడ్డ వారిలో కొందరు మాత్రమే విజయం సాధిస్తున్నారు. అలాంటి వారిలో ఉల్చి భవ్య ఒకరు. భవ్య బాపట్ల జిల్లా కొండుభొట్లపాలెం వాసి. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటున్నారు.భాష పై అభిమానం తోనే... భవ్య ఇంటర్మీడియట్ వరకు బాపట్ల లోనే విద్యాభాసం చేశారు. వివాహానంతరం చదువు మీద ఇష్టం వలన కుటుంబ సభ్యుల సహకారంతో తన చదువుని కొనసాగించి ఎం ఏ ఎం ఈ డి పూర్తి చేశారు. తరువాత ఐఐఐటీ హైదరాబాద్ లో ప్రాజెక్ట్ అసోసియేట్ గా ఉద్యోగం చేశారు. ఐఐఐటీ హైదరాబాద్ లో తెలుగు వికీపీడియా గురించి తెలుసుకొని 'వి భవ్య' అనే వాడుకరి పేరుతో తెలుగు వికీపీడియా లో వ్యాసాలు రాయడం మొదలుపెట్టారు. దిద్దు బాట్లు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో వంద రోజుల్లో వంద వ్యాసాలు సవాలుని స్వీకరించారు. ఈ ఏడాది జూన్ 29న మొదలు పెట్టి అక్టోబర్ 6 వరకు రోజుకో వ్యాసం రాసి అరుదైన ఘనతను సాధించారు.అంతే కాకుండా ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ అయిన లింగ్వ లిబ్రే లో 75వేలకు పైగా పదాలను రికార్డు చేసి ప్రపంచంలో ఉన్న స్పీకర్ల లో మొదటి స్థానం లో నిలిచారు. తెలుగు భాషని ప్రపంచంలో నాలుగవ స్థానంలో నిలబెట్టారు.

## సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షం

### 1వ డివిజన్ 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 1 వ డివిజన్ తుంగంరాముల వారి వీధిలోని 4 వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి.. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చేకూర్చిన లబ్ధిని వివరించే సంక్షేమ బోర్డును సచివాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో పారదర్శక పాలన ద్వారా పేదరికాన్ని పారద్రోలుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. తెలుగుదేశం హయాంలో అవినీతి, మోసాలు మాత్రమే ఉండేవని ఈ ప్రభుత్వంలో సంక్షేమం, సాధికారత దిశగా పరిపాలన సాగుతోందన్నారు. 4 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా 9 కోట్ల 33 లక్షల 68 వేల 125 రూపాయల మేలు చేకూర్చగా నాన్ డీబీటీ ద్వారా 3 కోట్ల 30 లక్షల 87 వేల 128 రూపాయలు మొత్తంగా 12 కోట్ల 64 వేల 55 వేల 253 రూపాయల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. సీఎం జగన్ ఆలోచనలను, నవరత్నాల పథకాలను తట్టుకుని నిలబడే శక్తి రాష్ట్రంలో ఏ ఒక్క రాజకీయ పార్టీకి లేదని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాయకులు కొండా మహేశ్వరరెడ్డి, ఉద్ధంటి సురేష్, బండి వేణు, పిల్లి కృష్ణవేణి, తుంగం ఝాన్సీ, కొంగితల శివ, ఎర్రిబోయిన శ్రీనివాసరావు, మానికొండ సాంబశివరావు, సన్యాసి రాజు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రతి ఇంటికి మహిళా శక్తి ప్రచారం



గోకవరం ప్రజా పాలన నవంబర్ 24: మండలం కృష్ణుని పాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో ఎస్వీఎస్ అప్పలరాజు, మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, మాజీ జడ్పిటిసి డాక్టర్ పాలూరి బోసు బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారతలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నుండి 59 పూర్తయిన ప్రతి ఆడపడుచుకు తెదేపా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి,గుమ్మల్లఅనంతలక్ష్మి,, రాపాక లక్ష్మి, గెద్దాడ సత్యవేణి, గొల్లపల్లి శ్రీదేవి, చెక్క మరియా, గుండుపల్లి సుజాత, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మీ, కడారి లక్ష్మి,తైలం గంగాధర్, కోట సూరిబాబు, ఈది అశోక్, నలమహారాజు,బదిరెడ్డి రవి,మండిగ గంగాధర్, గుండా శివప్రసాద్, కొంగరపు రాజు, గేదల పెద సుబ్బారావు,పత్తి హనుమంతు,సిద్ద సత్యనారాయణ, లంకా పోసిరావు ,లంక హరి,తైలం వీరబాబు,అడపా లక్ష్మి సరోజిని,చెన్నకేశవ, తోరం రామరాజుకాపు, కర్రిబండి నాగరాజు,తిరుమల శెట్టి శారద,చాంద్ర పాప,దొడ్డ సింహాద్రి,గేదల చిన సుబ్బారావు, అచ్చిబాబు,పాలాడి శ్రీనివాసరావు,దిండి రాజు, ఈశ్వరరావు,అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మేరీస్ స్టెల్లా కాలేజ్ లోపొలిటికల్ సైన్స్ విభాగం జాతీయ రాజ్యాంగం రూపకల్పన డే




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : నేషనల్ కన్స్టిట్యూషనల్ డే వేడుకలు కు ముఖ్య అతిథిగా ప్రిఫ్.కోటేశ్వర ప్రసాద్ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ మద్రాస్ యూనివర్సిటీ విచ్చేశారు. భారత పౌరులు తమ హక్కులు బాధ్యతలు సక్రమంగా అమలు చేయడం కోసం శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొన్నాయని రాజ్యాంగం అమలులోకి తెచ్చిన చట్టాలు మాత్రమే నని యువతకి ప్రజాస్వామ్య వ్యవస్థ మరియు రాజ్యాంగం పట్ల అవగాహన కలివుండటం అవసరం అని రెండు సంవత్సరాల పదకొండు నెలల సుదీర్ఘ కాలం లో రాజ్యాంగం రూపొందించ బడిందని వారు తెలిపారుభారత రాజ్యాంగం యొక్క లక్ష్యం ప్రజాస్వామ్యాన్ని చేర్చడం ద్వారా, రాజ్యాంగం భారత పౌరులకు పాలించే అధికారం కలిగి ఉంది. భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని స్వీకరించింది, భారత రాజ్యాంగం యొక్క లక్ష్యాలలో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం మరియు రాజ్య జోక్యం లేకుండా ఏ మతం, ఏ ఉద్యోగం, ఏ పనినైనా అనుసరించే స్వేచ్ఛ కూడా ఉన్నాయి. భారతదేశంలోని పౌరులందరూ తమ ప్రయోజనాలను నిర్ధారించే మరియు రక్షించే ప్రాథమిక హక్కుల సమితికి అర్హులు. దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి భావప్రకటన, ఆలోచన, విశ్వాసం, మతం, ఆరాధన మరియు విశ్వాసం వంటి స్వేచ్ఛను కల్పించారు.భారత రాజ్యాంగం యొక్క లక్ష్యాలలో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం మరియు రాజ్య జోక్యం లేకుండా ఏ మతం, ఏ ఉద్యోగం, ఏ పనినైనా అనుసరించే స్వేచ్ఛ కూడా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిస్టర్ నహోయు మేరీ,కళాశాల సుపీరియర్,డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఉషా కుమారి,ఇంటర్ వైస్ ప్రిన్సిపల్ డా. రామకృష్ణ,పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి వి.ప్రసాద రావు,అధ్యాపకులు మృదుల శ్రీ, శరత్ చంద్ర , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# బాపట్ల జిల్లా జ్యూలరీ అసోసియేషన్ ఏర్పాటు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం






బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్ 24: స్థానిక బాపట్ల గౌతమ్ గ్రాండ్ హెూటల్ బాపట్ల బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెదురుపర్తి లక్ష్మణ్ మూర్తి, సెక్రటరీ దొడ్డ రామకృష్ణ ల సమన్వయతో చీరాల అద్దంకి జ్యువెలరీ అసోసియేషన్ల సహకారంతో బాపట్ల జిల్లా అసోసియేషన్ శుక్రవారం. ఆవిష్కరించారు. దీనిలో బాపట్ల జిల్లాలోని పర్చూరు, అద్దంకి, మేదరమెట్ల, కర్లపాలెం, చెరుకుపల్లి, రేపల్లె సంఘాల వారు సభ్యులుగా ఎన్నికైనారు. ఈ ప్రమాణ ఏర్పాటు ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయం కుమార్ అధ్యక్షతన జరిగినది.నూతన బాపట్ల జిల్లా అసోసియేషన్ కార్యవర్గం : అధ్యక్షులు: వెదురుపర్తి లక్ష్మణ్మూర్తి,బాపట్ల గౌరవ అధ్యక్షులు: మోదదుగు నరేష్ గుప్తా బాపట్ల, సెక్రెటరీ : బొలిశెట్టి నరసింహస్వామి చీరాల, ట్రెజరర్ : సాధు. సత్యనారాయణ అద్దంకి, కరస్పాండెంట్ : దొడ్డ.రామకృష్ణబాపట్ల ఎన్నికయ్యారు.రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్ మాట్లాడుతూ టౌన్ అసోసియేషన్కు, రాష్ట్ర అసోసియేషన్కు వారధిగా జిల్లా అసోసియేషన్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏపీ బులియన్ వారు నిర్వహించు ప్రాముఖ్యతను, వ్యాపారస్తులకు కలుగు ప్రయోజనాలను తెలిపారు. డిసెంబర్8-9-10 తేదీలలో ఎగ్జిబిషన్ విజయవాడ నందు జరుగుతుందని తెలియజేశారు ఈ ఎగ్జిబిషన్కు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.%ద్గీా% వారి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకు రావలసిన ప్రాముఖ్యతను బంగారు వర్తకులకు ఉన్నదని తెలియజేశారు. బాపట్ల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పాటుకు కృషిచేసిన బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు.






















## రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని అనాసాగరంలో బైపాస్ రోడ్డు సమీపంలో నే షనల్ హైవేస్ నిధులు రూ.1.13 కోట్లతో నూతనంగా నిర్మించనున్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం భూమి పూజ నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారం తో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పట్ట ణంలోని అనాసాగరంలో బైపాస్ రోడ్ సమీపంలోని పాత ఓవర్ హెడ్ ట్యాంక్ స్థానంలో మరొక నూతన ఓ వర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామ న్నారు. గతంలోనే అనాసాగరంలో తాగునీటి సమస్య ను పరిష్కరించడానికి రూ.70 లక్షల నిధులతో ప్ర త్యే కంగా పైపు లైన్లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంతో అనాసాగరంలో తా గునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నేషనల్ హైవేస్ వారితో ప్రత్యేకంగా పలుమార్లు చర్చించామ ని.లక్ష్మీ ఇన్ఫ్రాస్ వారితో ట్యాంక్ నిర్మాణం జరుగు తుందన్నారు. మా నాలుగున్నరేళ్ల పాలనలోనే అనా సాగరం అభివృద్ధి జరిగిందని గత పాలకులు అనాసా గరాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారుఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మ స్తా న్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, పాముల పాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, కర్రీ రవీంద్ర, మందా మరియమ్మ, బాపట్ల సాంబయ్య, చాపల మ ల్లికార్జునరావు, ఓర్సు జ్వాల, విశ్వనాధపల్లి కృపారా వు, కోలేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించాలి ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు తిరుపాల్



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి :వైయస్సార్ జిల్లా గోపవరం మండలం ప్రాజెక్టు కాలనీ 1 లో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనం పరిసరాలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు తిరుపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపవరం ప్రాజెక్టు కాలనీ వన్ లో 50 సంవత్సరాల క్రితం జాయింట్ ఫార్మింగ్ సొసైటీ వాళ్లు ఈ ప్రాంత రైతులు ప్రజల సామాగ్రి అవసరాల కోసం ఈ భవనాలను నిర్మించారని ప్రస్తుతం ఈ భవనాలు శిథిలావస్థకు చేరాయని ఏ సమయంలో కూలిపోతాయన్న భయంతో ఈ ప్రాంతవాసులు ఉన్నారని ఈ పరిసరాలలో స్కూలు ఉండడంతో చిన్న పిల్లలు ఉన్నారని స్థానికులు భయపడుతున్నారని అలాగే పశువులు రాత్రులు అక్కడ స్థావరం ఏర్పాటు చేసుకొని ఉంటాయి గోడౌన్ కూలి పడిపోయే పరిస్థితిలో ఉంది కాబట్టి ఈ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున సంబంధిత అధికారులు ప్రమాద నివారణకు వెంటనే తగు చర్యలు తీసుకొని ఆ గోడను తొలగించి గ్రామస్తులకు తోడ్పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు " అనంతరం స్థానిక స్కూల్ టీచర్ సునీత మాట్లాడుతూ పిల్లలు బడికి పోవాలన్నా రావాలన్న ఇదే దారిలో రావాలని, రాబోయే కాలం వర్షాకాలం కావున గోడల నాని ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని పలుమార్లు అధికారులకు తెలియజేశామని ఫలితం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చేతి పని వారికి,కుల వృత్తుల వారికి పీఎం విశ్వ కర్మ యోజన ఒక వరం: అసెంబ్లీ కన్వీనర్ గంటా బాలుదొర



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరంలో టౌన్ బీజేపీ అధ్యక్షుడు గట్టిం వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన పథకం అవగాహన సదస్సు టౌన్ ఉపాధ్యక్షులు రెడ్డి లోవరాజు గృహం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రత్తిపాడు అసెంబ్లీ కన్వీనర్ గంటా బాలుదొర పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చని తెలిపారు. సియస్సి సెంటర్లో పేరును నమోదు చేసుకోవాలని,వివిధ రకాల చేతి పని వారు,కుల వృత్తులు వారు అర్హులని తెలిపారు. 5 శాతం అతి తక్కువ వడ్డీతో లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం పొంది 18 నెలల్లో ఈ ఋణాన్ని తిరిగి చెల్లించాలని ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ప్రధాని మోడీ సారథ్యంలో దేశం అభివృద్ధి,సంక్షేమ పథకాల ద్వారా బీజేపీ ప్రజలకు చేరువ అవుతుందని బీజేపీ టౌన్ అధ్యక్షులు గట్టిం వెంకట రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దాకే కృష్ణారావు,టౌన్ ఉపాధ్యక్షులు రెడ్డి లోవరాజు,మాజీ సైనికోద్యోగుల సెల్ జిల్లా కన్వీనర్ కర్రి ధర్మరాజు,రెడ్డి వరలక్ష్మి, రాతికింది కృష్ణారావు,గొల్లపల్లి త్రినాధ్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గట్టిం సీతారాం,గునిసెట్టి శ్రీనివాస్,కొప్పుల రాంబాబు, విస్తారక్ యార్లగడ్డ వెంకట రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకై స్థానిక యువకుడికి ఒక్క చాన్స్ ఇవ్వండి

### జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. నవంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి.): స్థానికుడు... యువకుడు... విద్యావంతుడైన నాకు ప్రజలకు సేవ చేసుకునేందుకు ఒక్క చాన్స్ ఇవ్వాలని లిజై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి విజ్ఞప్తి చేశారు. లిపార్టీ లో చేరి సంవత్సరం పూర్తయినలి లిశుక్రవారం సత్తెనపల్లిలి ప్రభుత్వాసుపత్రి లిరోగులకు పండ్లు పంపిణీ, అన్నసంతర్పణలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై లిపార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్లి తో పాటు మేమంతా నీతి నీజాయతీగా అలుపెరగని పోరాటం చేస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలైన బహుజనులను స్వాతంత్రం నుండి అధికారంలో భాగస్వామ్యం ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకు గా ఉపయోగించుకుంటూ రాయితీలకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లినేను లోకల్లి ఇక్కడే పుట్టాను.., ఇక్కడే పెరిగాను..ఇక్కడే న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్నానని చెప్పారు.. నేను నియోజకవర్గ ప్రజలకు లిఅధ్యాపకుడు(లెక్చరర్)గా,. పాత్రికేయులు, న్యాయవాదిగా సుపరిచితుడునిలి అన్నారు.. ఇక్కడి వారిని లిపిన్ని, బాబాయ్, చెల్లి, అక్క, బావ, తమ్ముడు, మామ, అల్లుడు ఇలా పిలుచుకునే స్వతంత్రం ఉందన్నారులి విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా కళాశాలలో పాఠాలు చెప్పాను అని పేర్కొన్నారు. సమాజంలో దాగి ఉన్న రుగ్మతలు, అవినీతిని నిర్మూలించి ప్రజలను చైతన్యం చేయడంలో ఒక పాత్రికేయునిగా తన వంతు కర్తవ్యం నిర్వహించానని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయ సహాయం అందించడంలో ఒక న్యాయవాదిగా పాటుపడుతున్నాను పేర్కొన్నారు. మొదటిసారిగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో లిజై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చింది సేవకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఆయన కోరారు.లి అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, అన్న సంతర్పన చేశారు. కార్యక్రమంలో లిపార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, మాలపాటి దేవరాజ్, కొరబండి రాబర్ట్, రాజా, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అబ్రహం, పద్మారావు, కోటేశ్వరరావులి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనకు సిద్ధం కావాలి

### రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడప శేషు, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:కుల గణనకు సిద్ధం కావాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడప శేషు, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. శుక్రవారం పోరుమామిళ్ల పట్టణంలోని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశ జనాభాలో సింహభాగం ఉ న్న వెనుకబడిన తరగతులు(బీసీ) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధా నాలతో ఇంకా వెనుకబాటుతనానికి గురవుతున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల గణన కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడప శేషు, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిలు పేర్కొ న్నారు. కడపజిల్లా పోరుమామిళ్ళ పట్టణంలోని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి స్వగృహంలో బలిజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీలకు ఇవ్వాల్సినంత శాతం రిజర్వేషన్ ఇవ్వలేదన్నారు. రిజర్వేషన్ సాధన కోసం అనేక సంఘాలు ఉద్యమిస్తు న్నాయన్నారు. బీసీలురాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు అందరం సాగలన్నారు. చాలామంది ఆర్థికంగా ఇంకా వెనుకబడే ఉన్నారు. బీసీల అభివృద్ధికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ముందుకు వచ్చా యన్నారు. గతరాజకీయ పార్టీ లు బీసీలను కేవలం ఓటు బ్యాంక్గానే చూశాయని, బీసీలు తమ హక్కుల సాధన, రాజ్యాధికారం కోసం అనేక ఏండ్లుగా ఉద్యమిస్తున్నా ఐక్యత లేకపోవడం వల్ల హక్కుల సాధనలో వెనుకబడుతున్నారన్నారు. బిసిల అభివృద్ధి, రాజకీయ పదవులు అందించడంలో ఒక్కరే ఆయనే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మన అభివృద్ధి కోరే వ్యక్తి కి మనం వెన్నుదండుగా నిలవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 28 వతేదీన విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో అందరూ ఐకమత్యంతో ఏకులానికి ఏమి అన్యాయం జరిగింది అనేది నివేదిక రూపంలో అందిస్తే వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. కుల గణనలో అందరూ పాల్గొని అందరిని గణన చేయించాలన్నారు. పార్టీలకు అతీతంగా ముందుకు సాగాలని, మనలో మనం కొట్టుకుంటే నష్టపోయేది మనమే అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, పోరుమామిళ్ల పంచాయతీ ఉ ప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, సంఘ వసంతరాయులు, మద్దిలేటి, భూతప్ప, వల్లెం పిచ్చయ్య, బొల్లు రామ్మోహన్, తోట ప్రసాద్, భైరప్రసాద్, శంకర్, సురేష్, తదితర బలిజ సామాజిక నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయంలో రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమాలు





పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి.)పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా పల్నాడు జిల్లాలో డిస్టిక్ ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ నందు ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారుల బృందం రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం తరగతులను నిర్విహించారు. ఈ కార్యక్రమం లో రైతు సాధికార సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీ వెంకటరావు, పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీమతి కే అమల కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ రీజినల్ కో ఆర్డినెటర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం మరియు రసాయనిక వ్యవసాయం యొక్క ఆదాయాలు వ్యత్యాసాలు, ప్రకృతి వ్యవసాయ పంట యాజమాన్యాల గురించి మరియు ఎటిఎం ,ఏ గ్రేడ్ మోడల్ మోడల్ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఎంపిక చేయబడిన సిబ్బందికి రైతు శాస్త్రవేత్తల శిక్షణ లో భాగంగా రైతు శాస్త్రవేత్తలకు వార్షిక ప్రణాళిక మరియు రసాయన ఎరువులు వాడడం వల్ల కలిగే కలిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది . ముఖ్యంగా ఈ శిక్షణ కార్యక్రమం లో సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం లో సాంకేతికత నైపుణ్యాలు గురించి, అలాగే పంట దిగుబడులు పెరిగేందుకు మేలైన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. అలాగే వివిధ రకాల పద్ధతుల్లో కూరగాయలు సాగు మోడల్స్ విధానం గురించి శిక్షణ ఇచ్చారు. రైతు శాస్త్రవేత్తలు గా శిక్షణ పొందిన సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతులతో ప్రకృతి సేద్యంలో టెక్నికల్ గా మోడల్ పద్ధతిలో వివిధ రకాల సాగు విధానాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీపీపీ భవాని రాజ్, సుష్మిత,టీపిపి రమ్య గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి ఫార్మర్ సైంటిస్టులు , మెంటార్స్ పాల్గొన్నారు.

## నాగిశెట్టిపల్లె గ్రామంలో నాగుల ప్రతిష్ట మహోత్సవం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం నాగిశెట్టిపల్లె గ్రామం చెరువు అలుగు వద్ద శుక్రవారం నాగుల ప్రతిష్టాపన పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది, నాగ ప్రతిష్ట కార్యక్రమం సుమారు ఒక గంట 45 నిమిషాల పాటు వినాయక పూజ, సర్వదేవి, సంకల్ప, నాగ విగ్రహ శుద్ధి మరియు అలంకర, నాగ విగ్రహం శక్తివంతం, సర్ప గాయత్రి మన్త్ర జపం, సప జప హెూమం, మర్రిచెట్టు చుట్టూ నాగ విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది, నాగ ప్రతిష్ట సందర్భంగా అమ్మవారి కి కొట్టిన కొబ్బరికాయలో నాలుగు కొబ్బరి గిన్నెలు గా దర్శనమయ్యాయి, ఇదంతా అమ్మవారి మహిమగా గ్రామస్తులు అద్భుతం అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి దంపతులు, వాకమల్ల సుభాష్ చంద్ర రెడ్డి దంపతులు, వాకమల్ల నారాయణరెడ్డి దంపతులు, ఆనంగి వెంకటేశ్వర్లు దంపతులు, మరియు వాకమల్ల నరసింహారెడ్డి, ఆరేళ్ల విర రాఘవ, మచ్చ సాంబయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని కలిసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్ర ప్రదేశ్ లో రానున్న ఎన్నికలలో అత్యధిక సీట్లతో తెలుగుదేశం పార్టీ గెలవాలని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలని కోరుతూ పల్నాడు జిల్లా నరసరావుపేట తెలుగుదేశం యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్సాగర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలసి అన్నారు. దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ని వారి ఇంటి వద్ద శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నరసరావుపేట యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ . ఈ సందర్భంగా యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడుతూ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిసి పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడారు. 20 24 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టాలని దానికి అందరం కలిసి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపినట్లు అన్నారు. రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలని వారు కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు పూదోట సునీల్ , కృష్ణవేణి కాలేజీ అధిపతి నరసయ్య , కొల్లి వెంకటేశ్వర్లు , ఉప్పుటూరి వీరరాఘవలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో హెూలీ రోజరీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు తమ పాఠశాల నుండి విద్యార్థులు ఎన్నికవ్వడం ఎంతో సంతోషకరమని హెూలీ రోజరీ పాఠశాల ప్రిన్సిపల్ రెవ"ఫాదర్ సగిలి జైపాల్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వై గోవర్ధన్ ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిరంతరం పట్టుదల సాధన వెన్నతో పెట్టిన విద్యగా భావిస్తూ విద్యార్థులు చదువులోనే కాకుండా వ్యాయామం మరియు ఆట పోటీల్లో మేటి మన అవనికే వన్నె తెచ్చారని తెలిపారు, ఇటీవల తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో హెూలీ రోజరీ పాఠశాల విద్యార్థి సి. చైతన్ పాల్గొని కాంస్య పథకాన్ని సాధించడం జరిగిందని, అదేవిధంగా జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలలో జి, అభిషేక్ అనే విద్యార్థి పాల్గొని తన ప్రతిభను చూపించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపీక కావడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు, అంతే కాకుండా ఈనెల 18 ,19 తేదీలలో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో సబ్ జూనియర్ బాయ్స్ విభాగ పోటీలలో షేక్ అబుబాకర్, పాల్గొని తన ప్రతిభను చూపించాడని డిసెంబర్ 1, 2, 3, తేదీలలో జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు షేక్ అబుబాకర్, ఎన్నికవ్వడం జరిగిందన్నారు, పోటీలు డెహ్రాడూన్ లో జరగనున్నట్లు తెలిపారు,

## తెలుగుదేశం పార్టీలోకి వలసలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్




జగ్గయ్యపేట నవం బర్ 24 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం తొర్ర గుంటపాలెం నకు చెందిన ముత్యాల శేషగిరి రావు తెలు గుదేశం తీర్థం పుచ్చుకున్నారు ఆయనని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కండు వా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు

## ఎన్నికల విధుల్లోకి టీచర్లు...

కడప, నవంబర్ 24, :ఏపీలో ఎన్నికల కసరత్తు మొదలైంది. ఇప్పటికే ఓటర్ల జాబితా పైన ఫోకస్ చేసిన ఎన్నికల సంఘం..తాజాగా ఎన్నికల విధుల ఖరారు పైన చర్యలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని శాఖల వారీగా ఉద్యోగుల వివరాలు కేటగిరీలవారీగా పంపాలని జిల్లా కలెక్టర్లను కోరినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మోడల్ స్కూళ్లలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు సహా అందరి వివరాలూ ఇవ్వాలని స్పష్టం చేశారు.టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ గతంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. దీంతో, ఎన్నికల విధుల నుంచి ఉపాధ్యాయులను తప్పించే ప్రయత్నం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. కానీ, ఎక్కడా కూడా ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు పాల్గొన కూడదని పేర్కొనలేదు. ఇక, ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా తాజాగా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరినట్లు సమాచారం.వీటిపైన జిల్లా కలెక్టర్లు ఆయాశాఖల అధికారులను అప్రమత్తం చేశారు. అన్నిశాఖల అధికారులతోపాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా కలెక్టర్‌కు పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపినట్లు తెలుస్తోంది.ఎన్నికల సంఘం నిర్ణయం:ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు....ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. అంటే ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులు అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులకు ఏఏ విధులు కేటాయించాలి వంటి అంశాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే తుది నిర్ణయం. దీంతో, ఇప్పుడు ఎన్నికల్లో విధుల పైన ఉపాధ్యాయుల సంసిద్ధత తీసుకోవాలని మెమోలో సూచించటంతో విధుల కేటాయింపుపైన చర్చ మొదలైంది.

# 27 నుంచి 3 వరకు కులగణన..

విజయవాడ, నవంబర్ 24, :ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎలక్షన్ ఫీవర్ నెలకొంటోంది. వైసీపీ సర్కార్ కు మరో నాలుగు నెలల వ్యవధి మాత్రమే ఉంది. అందుకే కీలక నిర్ణయాలు దిశగా జగన్ సర్కార్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఏపీలో కుల గణన ప్రక్రియ ప్రారంభమైంది. దీనిని మరింత వేగవంతంగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కుల గణనకు సంబంధించి సచివాలయాలకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణనను వారం రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పైలెట్ ప్రాజెక్టు కింద వేర్వేరు చోట్ల కుల గణన చేపట్టారు. ఈనెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు వారం రోజులపాటు ప్రతి ఇంటిని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు జల్లెడ పట్టనున్నారు. మొత్తం 20 అంశాలకు సంబంధించి వివరాలు సేకరించనున్నారు. ఒకవేళ ఎవరైనా అందుబాటులో లేకపోతే.. గణన పూర్తయిన తర్వాత.. మరో వారం రోజులు పాటు ఇటువంటి వారి కోసం సమయాన్ని కేటాయించనున్నారు. అయితే నేరుగా ఆ కుటుంబ సభ్యుల సచివాలయాలకు వెళ్లి వివరాలు అందించాల్సి ఉంటుంది.ఈ కుల గణనకు సంబంధించి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించారు. వివరాలు



సేకరించేటప్పుడు, ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్క్రీన్ షాట్ కానీ, వీడియో రికార్డింగ్ చేసేందుకు వీలు లేకుండా ప్రత్యేక యాప్ ను రూపొందించారు. సర్వేలో భాగంగా చిరునామా, కుటుంబసభ్యుల సంఖ్య, వివాహ వివరాలు, కులం, ఉప కులం, మతం, రేషన్ కార్డు నెంబర్, విద్యార్హత, ఇంటి వివరాలు, వంట గ్యాస్ తో పాటుగా ఉపాధికి సంబంధించిన వివరాలు సేకరించనున్నారు.ఈ కులగణన ప్రక్రియతో రాజకీయ లబ్ధి చేకూరుతుందని వైసీపీ సర్కార్ ఆశిస్తోంది. ఇప్పటికే బీసీ కులాల జాబితా విషయంలో కొన్ని సామాజిక వర్గాలకు ఉపశమనం కలిగిస్తూ జగన్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఏకంగా కుల గణన ప్రక్రియ చేపడుతుండడం విశేషం. అయితే పూర్తిస్థాయి మ్యానువల్ విధానంలో చేయాల్సి ఉన్న గణన.. మొబైల్ యాప్ లో రూపొందిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. దీని ద్వారా సక్రమమైన సమాచారం అందుతుందా? లేదా? అన్న అనుమానాలు ఉన్నాయి. అదే సమయంలో వలంటీర్లకు భాగస్వామ్యం చేయడంతో పక్కదారి పడుతుందా? అన్న విమర్శలు వస్తున్నాయి. అయితే గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కుల గణనకు జగన్ సర్కార్ ముందుకు రావడం విశేషమే.

సక్సెస్ అయిన పైలెట్ ప్రాజెక్ట్

ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనను వారం రోజుల్లోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 3లోగా సర్వే పూర్తి చేయాలని గ్రామ,వార్డు సచివాలయాలకు మార్గదర్శకాలు అందాయి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 3 గ్రామ సచివాలయాలు, 2 వార్డు సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహించారు. ఇవి విజయవంతం కావడంతో ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది.డిసెంబరు 3 నాటికి సర్వే పూర్తి చేయాని, సర్వేలో వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 20కి పైగా అంశాలపై సమాచారం సేకరించనున్నారు. సర్వే కోసం వాలంటీర్లు ఇళ్లకు వచ్చిన సమయంలో ఇంటికి తాళం వేసి ఉన్నా.. కుటుంబ సభ్యులు ఇళ్ల దగ్గర లేకపోయినా వారి వివరాల నమోదు కోసం సర్వే పూర్తయిన వివరాల నమోదుకు తరువాత మరో వారం గడువు ఇవ్వనున్నారు. ఆ సమయంలో సంబంధిత కుటుంబసభ్యులే సచివాలయాలకు వెళ్లి వివరాలు అందించాలి.కుల గణన సర్వే వివరాల నమోదుకు వాలంటీర్ల సెల్‌ఫోన్లలో ప్రత్యేక యాప్ ఇన్‌స్టాల్ చేస్తున్నారు. సర్వే ప్రారంభం నుంచి ముగింపు వరకు వాలంటీర్లు ఒకే ఫోన్ వినియోగించాల్సి ఉంటుంది. సర్వేలో భాగంగా కుటుంబాల నుంచి వివరాలు సేకరించేటప్పుడు, సర్వే పూర్తి అయిన తరువాత స్క్రీన్ షాట్ తీయకుండా యాప్‌లో డిజైన్ చేశారు.సమగ్ర కులగణన సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరి వివరాలు సేకరిస్తారు. వ్యక్తిగత చిరునామా, కుటుంబ సభ్యుల సంఖ్య, వివాహం జరిగిందా, లేదా, 'కులం, ఉపకులం, మతం, రేషన్ కార్డు నంబరు, విద్యార్హత, ఇంటి రకం, నివాస స్థల విస్తీర్ణం, వ్యవసాయ భూమి విస్తీర్ణం, మరుగుదొడ్డి రకం, వంట గ్యాస్, తాగునీటి సదుపాయం ఉందా వంటి వివరాలను నమోదు చేస్తారు.ఇంట్లో ఉన్న పశువుల సంఖ్య తదితర వివ రాలను సేకరిస్తారు.ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటినే శాశ్వత చిరునామాగా పరిగణిస్తారు. కుటుంబంలో ఎవరైనా వ్యక్తి చనిపోతే అదే కుటుంబంలోని మరొకరు దాన్ని ధ్రువీకరిస్తూ వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కులగణనకు సిద్ధంగా ఉండాలని గ్రామ, వార్డు సచివాలయ శాఖ అడిషనల్ డైరెక్టర్ ధ్యానచంద్ర అధికారులకు సూచించారు. ఇప్పటికే శ్రీకాకుళం, డా. అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైయస్ఆర్ జిల్లాల్లో ఎంపిక చేసిన సచివాలయాల్లో జరుగుతున్న 'కులగణన ప్రయోగాత్మక సర్వే'ను సమీక్షించారు. ప్రాథమికంగా ఎదురైన సమస్యల పరిష్కారంపై అధికారులతో చర్చిం చారు. సర్వే కోసం రూపొందించిన యాప్‌లో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని సూచనలు చేశారు. ఈ-కేవైసీ నమోదులో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి గుర్తింపు కోసం ఫేషియల్, ఓటీపీ, వేలిముద్ర తదితర సౌకర్యాలు కల్పించారు

## సర్వేల కోసం కోట్లు కుమ్మరింపు..!

విజయవాడ, నవంబర్ 24, :జాతీయ మీడియాల్లో సర్వేలు అనుకూలంగా రావడానికి ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి కొన్ని ఛానళ్లకు అడ్డగోలుగా కోట్లు కట్టబెడుతూ వస్తున్నారు. తాజాగా ఇండియా టుడే కోసం మరో నాలుగు కోట్ల ఇరవై లక్షల రూపాయలను మంజూరు చేశారు.మీడియా మేనేజ్‌మెంట్‌లో ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు, కేసీఆర్‌ను మించిపోయారు. ప్రస్తుత రాజకీయాల్లో ప్రధాని మోదీ తర్వాత మీడియా మేనేజ్ చేయడంలో కేసీఆర్ ఉన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాను తన గుప్పిట్లో పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. తనకు సొంత ప్రతిక, చానెల్ ఉన్నా.. దానిని చూసేవారు, చదివేవారు లేకపోవడంతో తెలుగు మీడియాకు కోట్లు కుమ్మరిస్తూ.. ప్యాకేజీలు ఇస్తూ అనుకూలంగా వార్తలు, కథనాలు రాయించుకుంటారు. ఇప్పుడు ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే ప్రయాణిస్తున్నారు. చూస్తుంటే ఎన్నికల నాటికి కేసీఆర్‌ను మించిపోయేలా కనిపిస్తున్నాడు.జాతీయ మీడియాల్లో సర్వేలు అనుకూలంగా రావడానికి ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి కొన్ని ఛానళ్లకు అడ్డగోలుగా కోట్లు కట్టబెడుతూ వస్తున్నారు. తాజాగా ఇండియా టుడే కోసం మరో నాలుగు కోట్ల ఇరవై లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ సొమ్ము విద్యాశాఖది. పిల్లలది. అయినా సరే ప్రవీణ్ ప్రకాశ్ ఈ మొత్తం ఇండియాటుడేకు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇండియాటుడే ఎడ్యుకేషన్ మీద ఓ కాంక్లేవ్ నిర్వహిస్తోంది. ఇందులో నాలుగు ప్యానల్ డిస్కషన్లను బుక్ చేసుకోవడానికి నాలుగు కోట్ల ఇరవై లక్షలు వెచ్చిస్తున్నారు. ఈ ప్యానల్ డిస్కషన్లతో ఏమి వస్తుంది.. అసలు అంత అవసరం ఏమిటిం అంటే.. ఏమీ రాదు. జగన్ సర్కార్‌కు, వైసీపీపి అనుకూలంగా సర్వేలు వేయడానికి అడ్డగోలుగా అక్రమ మార్గంలో చేసే చెల్లింపులు ఇవని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దీనికి కూడా జగన్ ప్రజల డబ్బులే వాడుతూండటం విషాదం.ఇదిలా ఉంటే ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే టైమ్స్ నౌ, ఎన్డీటీవీలకు ఇమేజ్ బిల్డింగ్ పేరుతో పెద్ద ఎత్తున డబ్బులు ఇచ్చారు. విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో కీలక కాంట్రాక్ట్‌ను టైమ్స్‌నౌ గ్రూపునకు ఇచ్చారు. ప్రతీవాళ్లు.. తాడేపల్లి ప్యాలెస్ లో తయారయ్యే ఈటీజీ సర్వేలను నెలకోసారి ప్రసారం చేస్తూంటారు. మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో ఇండియాటడే ప్రకటించే సర్వేల్లో.. జగన్ రెడ్డికి మంచి ఫలితాలు రావడంలేదు. అందుకే ఈ సారి మరింత ప్రజాధనం పెట్టి గట్టిగా ప్రయత్నిస్తున్నారు.


## ఆనం అన్నంత పనిచేస్తున్నారు



నెల్లూరు, నవంబర్ 24,:నెల్లూరు టిడిపిలో మరో వివాదం. మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పార్టీలో చేరకముందే.. జిల్లాలో టిడిపి తనదేనన్నట్టు వ్యవహరిస్తున్నారు. అది పాత టిడిపి నాయకులకు మింగుడు పడడం లేదు. ఎప్పటినుంచో పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్న తమను కాదని.. ఆనం రామ నారాయణ రెడ్డి కి ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లాలో మాజీ మంత్రి నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లాంటి సీనియర్లు ఉండగా.. ఇంకా పార్టీలో చేరిన ఆనం హవా చలాయించడం ఏమిటని టిడిపి నేతలు లోలోపల రగిలిపోతున్నారు.ఆనం రామనారాయణ రెడ్డి సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిత్వ శాఖలను సైతం నిర్వర్తించారు. కానీ రాజశేఖర్ రెడ్డి కుమారుడు జగన్ తో అంత సన్నిహిత సంబంధాలు తక్కువ. 2014లో టిడిపి అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ పిలుపుమేరకు ఆ పార్టీలో చేరారు. పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ మంత్రి పదవి దక్కలేదు. అప్పటినుంచి పార్టీకి దూరమవుతూ వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారన్న కారణంతో సస్పెన్షన్కు గురయ్యారు.తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. లోకేష్ పాదయాత్రలో సైతం అన్నీ తానై వ్యవహరించారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో జరిగిన ఆందోళనలో సైతం పాల్గొన్నారు. త్వరలో చంద్రబాబు సమక్షంలో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జిల్లా టిడిపిలో కీలకం తానే నన్న రేంజ్ లో వ్యవహరించడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో వెంకటగిరి నుంచి మరో మారు తాను బరిలో ఉంటానని తనకు తానుగా ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో ఆ నియోజకవర్గ టిడిపి బాధ్యులు ఆనం తీరును తప్పుపడుతున్నారు. హై కమాండ్ తో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధపడుతున్నారు.వెంకటగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేకురుగొండ్ల రామకృష్ణ, డాక్టర్ మస్తాన్ యాదవ్ పెద్దదిక్కుగా ఉన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఇప్పుడు ఆనం రామనారాయణరెడ్డి టిడిపిలోనే చిన్న నాయకుడిని మొదలుకొని.. పెద్ద స్థాయి నేత వరకు అందరికీ ఫోన్ చేసి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని.. సహకరించాలని కోరడం వివాదంగా మారుతోంది. ఈ విధంగా తనకు తాను అభ్యర్థిగా ప్రకటించుకోవడం ఏమిటని ఆ ఇద్దరు నేతలు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్లకు ఒకసారి పార్టీ మారే ఆనం రామనారాయణరెడ్డి విషయంలో హై కమాండ్ ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచిస్తున్నారు. దీంతో పార్టీలోకి ఎంట్రీ ముందే ఆనం రామనారాయణరెడ్డి టిడిపికి తలనొప్పిగా మారడం విశేషం.

# 10 లక్షల కోట్లకు చేరిన అప్పులు

విజయవాడ, నవంబర్ 24, :వాస్తవానికి సంక్షేమ పథకాలు మాటున పంచింది తక్కువే. కానీ అన్ని లెక్కలు కట్టి సంక్షేమ అమలు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, రైతుల ధాన్యం కొనుగోళ్ల సైతం పంచుడు జాబితాలోనే వేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వ అప్పు దాదాపు పదిలక్షల కోట్లు. నేరుగా రుణాలతో పాటు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పులు దాదాపు పది లక్షల కోట్లకు చేరాయి. కానీ దొంగ లెక్కల తో కేవలం నాలుగు లక్షల కోట్లతో సరిపెడుతున్నారు. కార్పొరేషన్లు ద్వారా తీసుకున్న రుణాలు తమవి కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. అయితే పథకాల ద్వారా రెండున్నర లక్షల కోట్లు పంచామని సీఎం జగన్ చెబుతున్నారు. మరి మిగతా ఏడున్నర లక్షల కోట్లు ఏమయ్యాయి అంటే సమాధానం చెప్పలేని స్థితిలో జగన్ సర్కారు ఉంది. కనీసం దీనిపై శ్వేత పత్రం విడుదల చేసే ధైర్యం కూడా లేదు.వాస్తవానికి సంక్షేమ పథకాలు మాటున పంచింది తక్కువే. కానీ అన్ని లెక్కలు కట్టి సంక్షేమ అమలు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రభుత్వ ఉ




ద్యోగుల జీతాలు, రైతుల ధాన్యం కొనుగోళ్ల సైతం పంచుడు జాబితాలోనే వేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ స్థాయిలో అప్పులు రాష్ట్ర ప్రయోజనాలకు వినియోగించి ఉంటే.. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధించి.. ప్రగతిపథం వైపు అడుగులు వేసేది.అమరావతి కట్టాలంటే డబ్బులు లేవు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలంటే నిధుల కొరత. కానీ అప్పులు చూస్తే మాత్రం చాంతాడంత కనిపిస్తున్నాయి. కనుచూపుమేరలో ఉపశమనం కలిగించే పరిస్థితి లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ కట్టుకుంటూ పోతే.. దాని విలువ పెరిగేది. ఆదాయం సమకూరేది. 30 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉంటే పోలవరం బహుళార్థక సాధక ప్రాజెక్టుగా సేవలు అందించేది. రాష్ట్రంలో కరువు ఛాయలు అనేవి ఉండేవి కావు. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేవి. కానీ పంచుడే తప్పు.. శాశ్వత అభివృద్ధి పనులేవీ చేయలేకపోవడం ముమ్మాటికి జగన్ వైఫల్యమే.ప్రజల జీవన ప్రమాణాలను పెంచామని వైసీపీ ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. ఊహా నా మేధావులు సమర్థిస్తున్నారు. కానీ ఈ అప్పుల గుదిబండ ఏమిటనేది మాత్రం ఎవరు చెప్పలేకపోతున్నారు. అప్పు చేయడం తప్పు కాదు కానీ.. ఆ అప్పునకు లెక్క చూపకపోవడమే పెద్ద తప్పు. సంక్షేమ పథకాల మాటున లూటీ జరిగింది. నాడు నేడు పథకంలో భాగంగా జగనన్న విద్య కానుక కిట్లు అందించారు. ఆ కానుకలు అందించే బాధ్యతను అస్మదీయ కంపెనీకి కట్టబెట్టారు. పాఠశాలల్లో ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. ఆ ఫర్నిచర్ సరఫరా చేసే బాధ్యతను సొంత సంస్థకు కట్టబెట్టారు. ఇలా ప్రతి పథకం వెనుక లూటీ ఉంది. అమ్మ ఒడిలో ప్రతి విద్యార్థికి 15000 అందిస్తున్నారు. అందులో పాఠశాల నిర్వహణ గాను 2000 రూపాయలు పక్కదారి పట్టించారు. ఇలా ప్రతి పథకంలోనూ అస్మదీయ ప్రయోజనాలే అధికం. గత ప్రభుత్వంలో చంద్రబాబు చూసి చూడనట్టుగా వ్యవహరించాలని.. కొందరికి ప్రయోజనం కలిగించారని కేసులు నమోదు చేశారు. ఆ లెక్కన చూసుకుంటే సీఎం జగన్ తో పాటు అనుకూలమైన అధికారులపై ఎన్ని కేసులు నమోదు చేయాలో.. వారికే ఎరుకు.

# ఓబీసీల్లోకి తూర్పు కాపులు...

రాజమండ్రి, నవంబర్ 24, :ఏపీలో తూర్పు కాపుల ప్రస్తావన రాగానే వెంటనే గుర్తుకొచ్చే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఈ ప్రాంతంలోని మూడు ఉమ్మడి జిల్లాలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో ఎక్కువగా తూర్పు కాపుల సామాజిక వర్గ ప్రభావం కనిపిస్తుంది. అలాగే ఇక్కడి వెనుకబాటు తనం కారణంగా ఇతర ప్రాంతాలకు వలసపోయిన తూర్పు కాపుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అయితే కాపులతో పోలిస్తే వీరిలో ఉన్న వెనుకబాటు తనం కారణంగా వీరిని గతంలో ప్రభుత్వాలు బీసీల జాబితాలో చేర్చాయి. కానీ ఉత్తరాంధ్రలో ఉంటున్న తూర్పు కాపులకు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయి. 2014 ముందు వరకూ ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులకు కూడా కేంద్ర ప్రభుత్వ ఓబీసీ రిజర్వేషన్ ఫలాలు దక్కేవి. కానీ 2014లో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఈ ప్రయోజనం కేవలం ఉత్తరాంధ్రకే పరిమితం అయింది. విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీ రిజర్వేషన్ ఇవ్వాలని మిగతా ప్రాంతాల్లో ఉంటున్న తూర్పు కాపులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని జాతీయ బీసీ కమిషన్ కు అప్పగించింది.. జాతీయ బీసీ కమిషన్ అధ్యయనం తర్వాత ఇప్పుడు తూర్పు కాపులందరినీ ఓబీసీ జాబితాలో చేరుస్తూ సిఫార్సు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నిన్న వెల్లడించారు. జాతీయ బీసీ కమిషన్ కేంద్రానికి ఈ మేరకు సిఫార్సు చేస్తే తూర్పు కాపులకు ఇక ఓబీసీ జాబితాలో చోటు దక్కినట్లేనని ఆయన తెలిపారు. దీంతో ఏపీలో లక్షల సంఖ్యలో ఉన్న తూర్పు కాపులకు ఇది గుడ్ న్యూస్ కాబోతోంది. ఏపీలో ఇప్పటికే జనసేనతో పొత్తులో ఉన్న బీజేపీ తెలంగాణ ఎన్నికల తర్వాత టీడీపీతోనూ పొత్తు పెట్టుకోవచ్చని భావిస్తున్నారు. అలాగే టీడీపీకి ఉత్తరాంధ్రలో ఉన్న తూర్పు కాపుల్లో మంచి పట్టు ఉంది. అలాగే జనసేనకు కాపుల్లో పట్టు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారిని తమవైపు పూర్తిగా తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసలే కుల రాజకీయాలు ఎన్నికల్ని శాసించే రాష్ట్రం కావడంతో జాతీయ బీసీ కమిషన్ ద్వారా బీజేపీ ఈ కసరత్తు పూర్తి చేయబోతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో ఉత్తరాంధ్రతో పాటు మిగతా ప్రాంతాల్లోనూ తూర్పు కాపులు కూడా ఈ కూటమికి అండగా నిలిచే అవకాశాలున్నాయి.

# వీడియో హాట్ బ్యూటీ కొత్త టాలెంట్ చూశారా!

2015 లో లోఫర్ సినిమా తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటాని. మొదటి సినిమా తో తెలుగు లో మెప్పించలేక పోయిన ఈ అమ్మడిని బాలీవుడ్ ప్రేక్షకులు ఆధరించారు. ఈ అమ్మడికి అక్కడ బాగానే ఆదరణ లభించింది. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తూ కెరీర్ లో దూసుకు పోతున్న విషయం అందరికీ తెల్సిందే. ఒక వైపు సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు మరో వైపు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటో షూట్స్ షేర్ చేస్తూ తన అభిమానులకు కన్నుల విందు చేస్తుంది. తాజాగా తనలోని మరో యాంగిల్ ను ఈ అమ్మడు ప్రేక్షకుల ముందు ఆవిష్కరించింది. తాజాగా ఈ అమ్మడు ఒక మ్యూజిక్ ఆల్బం కి దర్శకత్వం వహించింది. ఆ మ్యూజిక్ ఆల్బం విడుదల అయింది. బాలయ్య ఫ్యాన్స్ కి ఓటీటీ డబుల్ ధమాకా గతంలో కూడా రెండు మ్యూజిక్ ఆల్బమ్ లో నటించిన ఈ అమ్మడు తాజాగా తన మూడో మ్యూజిక్ ఆల్బం అయిన క్యూన్ కర్ ఫికర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మ్యూజిక్ ఆల్బం లో దిశా పటాని కనిపించడం తో పాటు తానే స్వయంగా దర్శకత్వం వహించింది. ఈ మ్యూజిక్ ఆల్బం ను తానే స్వయంగా రూపొందించడంతో అందరి దృష్టిని ఆకర్షించింది.




సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు షేర్ చేయడం తో పాటు ఏడాదికి నాలుగు అయిదు సినిమాలు చేస్తూ ఉండే ఈ అమ్మడు ఇప్పుడు ఇలా మ్యూజిక్ ఆల్బం దర్శకురాలిగా మారడంతో ముందు ముందు మరెన్ని కలలు ఈమె నుంచి చూడాల్సి వస్తుందో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిశా మ్యూజిక్ ఆల్బం కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కుతుందట.

# డబుల్ ఇస్మార్ట్ కోసం "మణిశర్మ"



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ డబుల్ ఇస్మార్ట్. ఈ చిత్రం ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్ గా తెరకెక్కుతోంది. ఈ చిత్రం మార్చ్ 8, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం కి సంబంధించిన మరొక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు. ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో తెలిపారు. సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పూరి జగన్నాథ్, మణిశర్మ కాంబినేషన్ లో వచ్చిన చిత్రాలు మ్యూజికల్ గా ఎంతో పేరు తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే.

# బాలయ్య నెక్స్ట్ లో "యానిమల్" విలన్?



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన గత మూడు సినిమాలు కూడా వరుస విజయాలు సాధించడంతో ఇక నెక్స్ట్ మళ్ళీ మరో హ్యాట్రిక్ తాను అందుకోవాలని బాలయ్య ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరి అలా ఇపుడు మెగా మాస్ డైరెక్టర్ అయినటువంటి బాబీ కొల్లి తో బాలయ్య మరో సెన్సేషనల్ యాక్షన్ డ్రామా ఇప్పుడు చేస్తున్నారు. తన కెరీర్ లో ఇది 109వ సినిమా కాగా దీని పట్ల కూడా గట్టి అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాపై ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. దీనితో లేటెస్ట్ గా బాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తున్న సినిమా "యానిమల్" సినిమా విలన్ ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ అయితే బాలయ్య నెక్స్ట్ లో విలన్ గా కనిపిస్తాడు అని రూమర్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో కానీ నిజం అయితే మాత్రం యాక్షన్ మరో లెవెల్లో ఉంటుంది అని చెప్పాలి.

# విజయ్ లవ్ రష్మిక... బాలయ్య చాలా ట్రై చేశాడు



నందమూరి బాలకృష్ణ టాక్ షో అన్ స్టాపబుల్ తాజా ఎపిసోడ్ లో యానిమల్ చిత్ర యూనిట్ సభ్యులు రణబీర్ కపూర్, రష్మిక మందన్న, సందీప్ వంగలు పాల్గొన్నారు. ఈ ముగ్గురితో పాటు ఫోన్ లైన్ ద్వారా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా అందుబాటులోకి వచ్చాడు. ప్రోమో విడుదల అయిన సమయంలో విజయ్, రష్మిక లవ్ స్టోరీకి క్లారిటీ వస్తుందా అని అంతా అనుకున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గీత గోవిందం సమయం నుంచి కూడా ప్రేమలో ఉన్నారు అంటూ ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య కొన్ని సాక్ష్యాలు కూడా మీడియాలో ప్రత్యక్ష్యం అయ్యాయి. అయినా కూడా ఇప్పటి వరకు ఇద్దరు కూడా తాము స్నేహితులం అంటూ చెబుతున్నారు. వారి నోటి నుంచి క్లారిటీ కోసం ప్రతి ఒక్కరు వెయిట్ చేస్తున్నారు. యానిమల్ సినిమా ప్రమోషన్ కోసం అన్ స్టాబుల్ షో కి వచ్చిన రష్మిక మందన్న తో విజయ్ దేవరకొండ గురించి చెప్పిందుకు బాలయ్య చాలానే ట్రై చేశాడు. కానీ అటు విజయ్ కానీ, ఇటు రష్మిక మందన్న కానీ తమ ప్రేమ విషయాన్ని బాలయ్య ముందు ఒప్పేసుకోలేదు. చాలా తెలివిగా సమాధానం దాటవేశారు. బాలయ్య లవ్స్ రష్మిక.. మరి నువ్వు ఎవరిని లవ్ చేస్తున్నావు అంటూ బాలకృష్ణ చాలా తెలివిగా విజయ్ దేవరకొండ ను ప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు మరింత తెలివిగా విజయ్ దేవరకొండ సమాధానం ఇస్తూ తానుసందీప్ ను ప్రేమిస్తున్నాను అన్నట్లుగా సమాధానం ఇచ్చాడు. ఇక రష్మిక కూడా విజయ్ దేవరకొండ టాపిక్ వచ్చినప్పుడు సిగ్గు పడిందే తప్ప క్లారిటీ సమాధానం ఇవ్వలేదు. మొత్తానికి విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య ఉన్నది స్నేహం కాదు ప్రేమ అని బాలయ్య చెప్పించేందుకు చాలానే కష్టపడ్డాడు కానీ వారు మాత్రం అస్సలు నోరు జారలేదు, అస్సలు క్లారిటీ ఇవ్వలేదు. దాంతో వారిద్దరూ ప్రేమలో ఉన్నారని నమ్ముతున్న వారు క్లారిటీ కోసం మరికొంత కాలం వెయిట్ చేస్తామని అంటున్నారు.

ఇంతకు వారిద్దరూ ప్రేమలో ఉన్నారా లేదాఅనేది చాలా మందికి అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారు. క్రేజ్ కోసం ఇలాంటి ప్రచారాలు కొందరు కావాలని చేయించుకుంటూ ఉంటారు. కానీ ఆ ప్రచారం వీరికి అవసరం లేదు. కనుక కచ్చితంగా ఇద్దరి మధ్య ఏదో ఉండే ఉంటుందిఅంటూ కొందరు మాట్లాడుకుంటునారు.

# ప్రభాస్ మూవీ లో చిన్న రోల్ వచ్చినా నటిస్తా రన్బీర్ కపూర్!



బాలీవుడ్ స్టార్ హీరో రన్బీర్ కపూర్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం లో తెరకెక్కిన యానిమల్ మూవీ డిసెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. సినిమా ప్రమోషన్స్ లో భాగం గా మేకర్స్ టాలీవుడ్ ప్రముఖ షో అయిన అన్ స్టాపబుల్ కార్యక్రమం కి విచ్చేసిన సంగతి అందరికీ తెలిసిందే. టీమ్ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అయితే రన్బీర్ కపూర్ మరొక ఇంట్రెస్టింగ్ న్యూస్ ను షేర్ చేశారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తదుపరి రెబల్ స్టార్ ప్రభాస్ తో స్పిరిట్ చిత్రాన్ని చేయనున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో ఏదైనా చిన్న రోల్ నాకోసం ఉన్నా, చేస్తా అంటూ చెప్పుకొచ్చారు. ఈ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. యానిమల్ మూవీ లో బాబీ డియోల్, అనిల్ కపూర్, పృథ్వీ రాజ్ లు కీలక పాత్రల్లో నటిస్తుండగా, రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుంది.



# అన్నయ్య పెళ్లిలో చెల్లి చీరందంలో!



మెగా డాటర్ నిహారిక కొణిదెల మళ్లీ టాలీవుడ్ లో యాక్టివ్ అయిన సంగతి తెలిసిందే. కంబ్యాక్ ని ఇంకా సీరియస్ గా ప్రారంభించలేదుగానీ.. ప్రణాళిక అలాగే కనిపిస్తుంది. మునుపటిలా కాకుండా ఈసారి తనదైన బ్రాండ్ వేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. వ్యక్తిగత జీవితంలో ఎదురైన కొన్ని రకాల అనుభవాల నేపథ్యంలో మరింత బలంగా మారాలని సీరియస్ గానే ఉన్నారు. మరోవైపు అక్క సుస్మిత కొణిదెల కూడా డైరెక్టర్ అవుతున్నారు? అనే ప్రచారం సాగుతోన్న నేపథ్యంలో చెల్లెలు కూడా క్రియేటివ్ గా ఎందుకు వెళ్ల కూడదు అన్న ఆలోచన సైతం నిహారికకు తట్టినట్లు గుస గుస వినిపిస్తుంది. మరి ప్రిన్సెస్ ని సెకెండ్ ఇన్నింగ్స్ ని ఎంత గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నారు? అన్నది తెలియాలి. ఇక సోషల్ మీడియాలో నిహారిక యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అవసరాన్ని డిజైనర్ దుస్తుల్లో... ట్రెడీషనల్ దుస్తుల్లో కనిపిస్తుంటారు. తాజాగా నిహారిక చీరలో ఒదిగిపోయిన బ్యూటీని మరోసారి పరిచయం చేసారు. ఇదిగో ఇక్కడిలా క్రీమ్ కలర్ సారీ..మ్యాచింగ్ బ్లౌజ్ ధరించి అందమంతా నాకే సొంతం అనిపిస్తున్నారు. నిహారిక అలకంరణ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. నడుముకి వడ్డానం.. నుదిటిన పాపిడి బొట్టు.. మెడలో డిజైనర్ గొలుసు.. చెవులీలు ప్రతీది నిహారికని అందంగా తీర్చిదిద్దాయి. ఇక చేతికి వేసుకున్న మ్యాచింగ్ గాజులు మరింత బ్యూటీ ని తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. మరి ఈ ఫోటో నిహారిక ఎప్పుడు దిగారు? అంటే అన్నయ్య వరుణ్ తేజ్ పెళ్లిలో అని రివీల్ చేసారు. వరుణ్ పెళ్లి మధ్యలో ఫోటో గ్రాఫర్ ఖాళీగా రిలాక్స్ అవుతుంటే? అతన్ని పక్కకు తీసుకొచ్చి ఇలా తనకి నచ్చిన భంగిమలో ఫోజులిచ్చినట్లు తెలిపారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.